17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 23 డిసెంబరు 2023 | పేజీలు 13

## బ్రహ్మోత్సవాల నిర్వహణపై
# ప్రచారం కరువు

- అందుబాటులో లేని దేవదాయ శాఖ అధికారి
- సమాచారం కోసం ఫోన్ చేసినా అవుట్ ఆఫ్ కవరేజ్



రాష్ట్ర , రాష్ట్రేతర సకల భక్తుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతూ, ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతూ ప్రాచుర్యం పొందిన భక్తహళ్లి లక్ష్మీనర సింహస్వామి, జల్లేడుగుంట ఆంజనేయస్వామిల బ్రహ్మోత్సవాలు ఆనవాతియిగా ప్రతిఏటా అత్యంత వైభవంగా నిర్వహిస్తూ రావడంపరిపాటిగామారింది. అయితే గత మూడు సంవత్సరాలగా దేవదాయ శాఖ ఈవోగా భాధ్యతలు తీసుకొన్న కాటి నుండి బ్రహ్మోత్సవాల నిర్వహణ తీరు మసకబారిందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ముఖ్యంగా జిల్లా దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ1 కనుచూపు మేర కానరాక పోవడంతో సంబంధిత ఈవో నిర్లక్ష్య వైఖరితో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వివాదాస్పదుడుగా మారుతూ ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం.



**మడకశిర మేజర్ న్యూస్**

తద్వారా బ్రహ్మోత్సవాల నిర్వహణలో అధికార పార్టీ నేతలు చెప్పిందే వే ధంగా భావిస్తూ దేవదాయ శాఖ విధి విధానాలను పక్కనపెట్టి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ ఉంటే ఈ వ్యవస్థను మార్చే వారు లేరా ?అంటూ భక్తులు ప్రశ్నించే

04

పరిస్థితిని తీసుకువచ్చారు. చివరికి జిల్లా కలెక్టర్ కూడా ఇలాంటి బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించకపోవడం పట్ల ప్రజలు అసహనం ,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత మూడు సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల నిర్వహణ సమయంలో వచ్చే భక్తులకు అవసరమైన కనీస వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం

చెందినట్లు భక్తులు బాహాటంగాపేర్కొంటున్నారు .బ్రహ్మోత్సవాల నిర్వహణ సందర్భంగా సుంకం పేరుతో వసూలు చేసే రుసుములు కూడా ఎవరు పడితే వారు వసూలు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకొకపోవడం , నివారించకపోవడం ఒక ఎత్తు అయితే దాతలు ఇస్తున్న నగదు తదితర వాటిని కూడా గొప్పంగా వుంచుతు సక్రమంగా



## నేడు శ్రీవారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు
### ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో నేటి ఉదయం 3.30 గంటలకు నిర్వహించు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల నిర్వహిస్తుండగా, ఈ ఏర్పాట్లను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్షలాదిమంది భక్తులు నరసింహ స్వామి ఉత్తర గోపర దర్శనం చేసుకుంటారు కాబట్టి భక్తులకు ఎటు వంటి అటంకాలు కలగ కుండా ఏర్పాట్లను ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని అధికా రులను ఆదేశించారు. పోలీస్ యంత్రాంగం అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డి, పట్టణ సీఐ నారాయణరెడ్డి , ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి
# జగ"నాన్న" పాత్ర

- "మహిళలతో మన ఎమ్మెల్యే" కార్యక్రమం ప్రారంభం
- మహిళలతో నేరుగా ముఖాముఖి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**



:రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వపరంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయ సముద్రం మండలం నీలాంపల్లి గ్రామంలో "మహిళలతో మన ఎమ్మెల్యే " కార్యక్రమానికి

మిగతా 02

## నాలుగున్నరేళ్లు నిద్రపోయి
# ఎమ్మెల్యే ఇప్పుడు లేచారు!

- ఎన్నికలు వస్తున్నాయని.. రోడ్లు వేస్తామంటున్నారు
- ప్రకాష్ రెడ్డి మాటలు విని జనం నవ్వుకుంటున్నారు
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మేజర్ న్యూస్:**

ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నాలుగున్నరేళ్లుగా నిద్రపోయి ఇప్పుడే నిద్ర లేచినట్టు ఉన్నారని.. మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఇన్ని రోజులు సెటిల్మెంట్లు, భూదందాల్లో మునిగిపోయి ఇప్పుడు ఎన్నికలు వస్తుండటంతో ప్రజలు గుర్తొచ్చినట్టు ఉన్నారని ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె రాప్తాడు మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు నాయుడు ఇస్తామన్న ఆరు హామీలతో పాటు త్వరలో జనసేనతో కలసి ఉమ్మడి మ్యానిఫెస్టోను తీసుకొస్తారని ప్రజలకు వివరించారు. ఈ ఉమ్మడి మ్యానిఫెస్టోలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా పథకాలు



ఉంటాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీసుకుంటారని సునీత అన్నారు. మరోవైపు రోడ్ల విషయంలో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. రాప్తాడు నియోజకవర్గంలో 33 గ్రామీణ రహదారుల గురించి మాట్లాడుతూ.. అది తమ వల్లనే ఆగిపోయిందంటూ అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో, 84 కిలోమీటర్ల, 33 లింకు రోడ్ల అభివృద్ధికి గాను 46కోట్ల నిధులు తీసుకుని వచ్చి పనులు ప్రారంభించామని...

మిగతా 2లో



### కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు
## స్థల సేకరణకు ప్రణాళికలు వేగవంతం చేయాలి
### సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ కొరకు కార్యాచరణ ప్రణాళికలు వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శుక్రవారం క్రమం తప్పకుండా నిర్వహించే ఈ సమావేశంలో అజెండా మేరకు అంశాలకు సంబంధించి నిర్ణయించిన తీర్మానాలను ఆయా శాఖల ద్వారా నివేదికలను ప్రభుత్వానికి సమర్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పథకాలను సక్రమంగా రైతులకు అందించేందుకు

మిగతా 03

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా రామానుజన్ జయంతి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని నగరంలోని పిల్లిగుండ్ల కాలనీలో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సిస్టర్ అనిలా మాట్లాడుతూ రామానుజన్ గణిత శాస్త్రానికి అందించిన సేవలకు గుర్తుగా ప్రతి ఏడాది డిసెంబర్ 22న జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంను జరుపుకుంటున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఆయనకు ఎన్నో అవార్డులను కూడా అందించిందని కొనియాడారు. అనంతరం విద్యార్థులు గణిత శాస్త్రం పై ఏర్పాటు చేసిన పలు నమూనాలను పరిశీలించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు నృత్య, ఉపన్యాసాలతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకున్న డయల్ - 100 సి.ఐ దేవానంద్

**30 మంది వృద్ధులకు దుస్తులు, స్వీట్లు, పండ్లు పంపిణీ... భోజనం ఏర్పాటు**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** డయల్-100 సి.ఐ దేవానంద్ క్రిస్మస్ వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. నేషనల్ పార్కు సమీపంలో ఉన్న ఓ వృద్ధాశ్రమానికి సి.ఐ దేవానంద్ వెళ్లారు. వృద్ధుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఉన్న 30 మంది వృద్ధులకు దుస్తులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. భోజనం ఏర్పాటు చేసి వారి కడుపునింపారు.

## ఎస్సై సాగర్‌కు సీఐగా పదోన్నతి



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** గార్లదిన్నె ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సాగరు సీఐగా పదోన్నతి లభించింది. ప్రభుత్వం ఆయనకు పదోన్నతి కల్పిస్తు తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు. గార్లదిన్నె మండలంలో అతి తక్కువ సమయంలోనే ఎస్ ఎస్ సాగర్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## డిఈఓ సాయిరాంకు పరామర్శ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ఇన్చార్జి డిఇఓ గా పని చేసిన ఎం. సాయిరాం అనారోగ్యంతో గత కొంత కాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుని శుక్రవారం నగరంలోని తన నివాసానికి చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న జిల్లా పరీక్షల విభాగం కమిషనర్ హెచ్ గోవింద్ నాయక్, వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబుళపతి, అనంతపురం జిల్లా గిరిజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్‌లు డిఇఓ సాయిరాం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు గురించి చర్చించి కొంత విశ్రాంతి తీసుకొని త్వరలో పూర్తి గా కోలుకోవాలని విన్నవించారు.

## ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని నంద్యాల రోడ్ లో ఉన్న సూర్య హై స్కూల్ నందు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలుశుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దూదేకుల బాబయ్య ఆయన చెప్పడానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ మన భారతదేశం కావడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్య హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**పరిగి, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధనాపురం నందు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్యోతిర్మయి, గణిత ఉపాధ్యాయులు పాండురంగప్ప, రాధమ్మ మరియు ఇతర భోదనా సిబ్బంది పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**



అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపం నందు గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పర్వీన్ మేడం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. పాఠశాల అలంకరించిన తీరు,పిల్లల తయారుచేసిన చార్టు,తయారు చేసిన వస్తువులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి అవ్వడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు, పిల్లలకు,పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. పిల్లలని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎన్ని కోర్సులు ఉన్నా రారాజుగా వెలుగొందుతున్నది గణితం. అటువంటి గణితానికి పితామహుడిగా పేరుపొందిన వారు ఆర్యభట్ట,శ్రీనివాస రామానుజన్, శకుంతలాదేవి వారి మేధస్సున కొనియాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని మంచి మంచి సాఫ్ట్వేర్ కోర్సులలో అవకాశాలను చేజిక్కించుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల ఆశలను, పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరుకున్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన శ్రీ చైతన్య యాజమాన్యం వారికి శుభాభినందనలు తెలియజేశారు. తర్వాత పర్వీన్ మేడం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ గణిత దినోత్సవం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని కొనియాడారు. తరువాత నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన వారికి ప్రిన్సిపల్ పర్వీన్ మేడం, ఏ జీ ఎం సుబ్బారెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిన్ చంద్రమోహన్, గణిత విభాగం, ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలు, అధ్యాపకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళల సంక్షేమానికి జగ"నాన్న" పాత్ర

మొదటి పేజీ తరువాయి

ఆమె శ్రీకారం చుట్టారు. ముందుగా గ్రామంలోని స్థానిక నాయకులు, మహిళలు స్వాగతం పలికారు. నాగలింగేశ్వర స్వామిని దర్శించుకొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.నేరుగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పని తీరును ప్రత్యక్షంగా వారిని అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంక్షేమమే అభివృద్ధిగా పని చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓర్చుకోలేకుండా ఉన్నారని విమర్శించారు. పేదలకు మంచి జరుగుతుంటే సంతోషించడం మానేసి పథకాలను విమర్శించడం హేయమమైన చర్య అన్నారు.

"మహిళలతో మన ఎమ్మెల్యే" అనే కార్యక్రమం ద్వారా నేరుగా మహిళల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కృషి చేసే విధంగా రూపొందించామన్నారు.మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ అందుతున్నాయని, గత టిడిపి ప్రభుత్వంలో మాకు ఎలాంటి పథకాలు అందలేదని ఆరోపించారు. జగనన్న వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి గ్రామంలోని సచివాలయ వ్యవస్థని, రైతు భరోసా కేంద్రాలను, వైయస్సార్ విలేజ్ క్లినిక్ లను, ఏర్పాటుచేసి నేరుగా సంక్షేమ పథకాలను ఇంటి దగ్గరికే చేరుస్తున్నారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటామన్నారు. శింగనమల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యే కావాలని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న మదరసా

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు తిమ్మనచర్లలో గల ఇలాహి మసీదు నందు చిన్న ఒక రేకుల షెడ్డు లో 30 నుంచి 40



మంది పిల్లలు ఉర్దూ మరియు అరబిక్ అభ్యసిస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు షెడ్డులో చేరి చాలా ఇబ్బందికరంగా ఉందని ఇలాహి మజీద్ కమిటీ సభ్యులు మరియు తిమ్మనచర్ల ముస్లిం సోదరులు శాసన సభ్యులు వై వెంకటరామి రెడ్డికి విన్నవించుకోగా తక్షణమే ఇలాహి మజీద్ ను సందర్శించి ఇబ్బందిని గమనించి ఆగమేగాల మీద ఫండ్ రిలీజ్ చేసి ఆర్సీ (స్లాబ్ ) వేయించారు. అలాగే ఇదే మదరస్సా పిల్లల కొరకు గుంతకల్లు సబ్ రిజిస్టర్ ఎన్ శామీర్ బాషా కూడా చదువుకోవడానికి అరబ్బీ మరియు ఉర్దూ పుస్తకాలు, బెంచీలు, అలాగే గ్రానైట్ బండలు వేయించడానికి సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ శామీర్ బాషాకు, ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి రెడ్డి లకు తిమ్మనచర్ల ముస్లిం సోదరులు మరియు ఇలాహి మజీద్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియచేశారు.

## నాలుగున్నరేళ్లు నిద్రపోయి ఎమ్మెల్యే ఇప్పుడు లేచారు!

మొదటి పేజీ తరువాయి

అది మా ప్రభుత్వం ఉన్నప్పుడు తెచ్చామన్నారు. కానీ 2019లో అధికారంలోకి రాగానే ఆ పనులు ఆపింది ప్రకాష్ రెడ్డి కాదా అని నిలదీశారు. ప్రకాష్ రెడ్డి బెదిరించి.. అధికారులపై ఒత్తిడి తెచ్చి.. నెల్లూరు జిల్లాకు చెందిన ఒక సంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇప్పించారన్నారు. వారిని కూడా పనులు చేయనివ్వకుండా కోట్ల రూపాయలు కమీషన్లు డిమాండ్ చేయడంతో వారు పనులు ఆపేసి వెళ్లిపోయారన్నారు. ఆ పనులు అప్పటి నుంచి అలాగే నిలిచిపోయాయని.... మళ్లీ ఇదే ప్రకాష్ రెడ్డి నిద్ర మేల్కొని మార్చిలో సీఎం జగన్ దగ్గరికి వెళ్లి అగ్రిమెంట్ క్యాన్సిల్ చేయాలని లెటర్ వ్రాసింది నిజం కాదా అని నిలదీశారు. మీరు ఆరోజే పనులకు అడ్డుపడకుండా ఉండి ఉంటే.. అప్పుడే రోడ్లు నిర్మాణాలు జరిగేవన్నారు. ప్రకాష్ రెడ్డి ఎన్నికల కోసమే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని.. పైగా ఇప్పుడు మూడు నెలల్లోనే రోడ్లు వేస్తున్నానని చెబుతున్నారని విమర్శలు చేశారు. ఎన్ని మాటలు చెప్పినా..రాప్తాడు ప్రజలు ప్రకాష్ రెడ్డిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

**యాడికి, మేజర్ న్యూస్ :** కేంద్రంలో శుక్రవారం నంబర్ వన్



కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు చవ్వా గోపాల్ రెడ్డి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యాలయాన్ని ప్రారంభించారు. తన తండ్రి చవ్వా గో ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యాలన్నీ ప్రారంభించినట్లు గోపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం మహిళలు చవ్వా గోపాల్ రెడ్డి కి శాలువా పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు దుస్తులు పంపిణీ

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్ లో ఉన్న అనాధ ఆశ్రమంలో అనాధలకు రిటైర్డ్ జిల్లా పరిషత్ లో పనిచేస్తున్న రిటైర్డ్ ఉద్యోగి ఇజ్రాయిల్ క్రిస్మస్ సందర్భంగా 20000 రూపాయలు విలువ చేసే చీరలు అంగీలు పంపిణీ చేశారు, కొడుకు దినేష్, కోడలు మనవరాలు మనవడు చల్లగా ఉండాలని అనాధ ఆశ్రమంలో ఉన్నవారు వారిని ఆశీర్వదించారు.



## వివాహాలకు హాజరైన వైసిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన భజేంద్రి వారి పెళ్లికి హాజరై ఉదయ్ కుమార్, రమ్య వధూవరులతో పాటు అలాగే మండల పరిధిలోని కోన రామలింగేశ్వర స్వామి చిత్రంలో జరిగిన వివాహానికి హాజరై శివప్రసాద్ సునీత దంపతులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కాషా చంద్రమోహనం, పందు రామాంజనేయులు, పందు శ్రీరాములు, అవుకు నాగరాజు, రామ్మోహనం తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ సోదరుడు పెళ్లికి రావాలని ఆహ్వానించుగా అందులో భాగంగానే పామిడి పట్టణంలో భోగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్నటువంటి స్వామి వారిని దర్శించుకుని ఈ కుటుంబ సభ్యులుగా జీవించాలని మనసారా దేవుని కోరుకుంటూ 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందేలా చూడాలని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురు స్వాములను సన్మానించిన అయ్యప్ప స్వాములు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అయ్యప్ప మాల ధరించిన గురు స్వాములు గత 25 రోజుల నుంచి పాదయాత్ర చేసి శుక్రవారం పామిడి పట్టణానికి వచ్చినందున పామిడి పట్టణంలో భోగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్నటువంటి మాల ధరించిన అయ్యప్ప స్వాములు గురుస్వామి, సోమనాథ్ రెడ్డి, టీ.టి.రమణ తోపాటు రామకృష్ణ రవి కి ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములు మాట్లాడుతూ ఈ మానవ జన్మలో అయ్యప్ప స్వామిని భక్తితో కొలుచడమే గాక పామిడి నుండి శబరిమలకు దాదాపు 900 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సాములను పాద పూజ చేసి సన్మానిస్తే మనము చేసుకున్న కర్మలు బాధలు తొలగిపోతాయని గతంలో చాలామంది మాల ధరించిన అయ్యప్ప స్వాములు భక్తాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వార రమణ చీమల రాము సుధాకర్ ఆచారి గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## గాదిలింగప్ప చిత్రపటానికి నివాళులర్పించిన పామిడి వీర



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల బీసీ నేత ఎన్ గాదలింగప్ప 20వ వర్ధంతి శుక్రవారం జరిగినది. ఈ వర్ధంతి సభకు రావాలని గాదలింగప్ప కుమారుడు యువ నాయకుడు చిన్నబాబు ఆహ్వానించినందున లింగప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గాదిలింగ ప్రతి నియోజకవర్గంలో చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌వైఎస్ఎల్ - 3 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రాయదుర్గం యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి

**ఈ క్రీడా పోటీలను టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి**



**కనేకల్/ డి హీరేహల్, మేజర్ న్యూస్ :** కణేకల్ పట్టణంలోని జగనన్న జన్మదిన వేడుకల్లో భాగంగా ఆర్‌వైఎస్ఎల్ సీజన్ – 3 రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రాయదుర్గం యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం కణేకల్ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ గ్రౌండ్ మైదానంలో కాపు ప్రవీణ్ రెడ్డి టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకొని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా కాపు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారు లను వెలిగి తీయాలనే ఉద్దేశంతో ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించమన్నారు. . ఈ కార్యక్రమంలో వైసిపి కణేకల్ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి, సర్పంచ్ ఫణింద్ర, సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, సాధాత్, రాయదుర్గం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ కావలి ఉదయ్ కుమార్, కణేకల్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆర్య హంపి, కురబ శివయ్య, నరాల ప్రతాప్ రెడ్డి, లోకేష్ ఆచారి, రమేష్, లోకేష్ రెడ్డి, మారంపల్లి బసవరాజు స్వామి, ఎర్రగుంట శీన, జయప్రకాశ్, సురేష్ కుమార్, అనిల్, ఎర్రిస్వామి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ- 2 హరికృష్ణ**

**'మ్యాథ్స్ క్లబ్' లో ఆకట్టుకున్న గణిత శాస్త్ర నమూనాలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం, శ్రీనివాస విద్యానికేతన్, బుధవర్తి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల కరెస్పాండెంట్లు శ్రీనివాసులు, మారెన్న, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితం ఇమిడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి గణితం పై పట్టు సాధిస్తే ఉత్తమ విద్యార్థులుగా ఎదుగుతారన్నారు. గణితం అంటే భయం విడనాడాలన్నారు. భారతీయ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో అనేక సమీకరణాలను రూపొందించాడని, ఏ అంశాన్నైనా గణితంతో పోలుస్తూ వివరించేవాడని, అతని యొక్క మ్యాజిక్ నెంబర్ 1729 గురించి వివరిస్తూ రెండు సంఖ్యల ఘనాల మొత్తం, రెండు విధాలుగా తెలుపబడే అతి చిన్న సంఖ్య 1729 అని విద్యార్థులకు తెలిపారు. అలాగే రామానుజన్ మ్యాజిక్ స్క్వేర్ గురించి కూడా వివరించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల గణిత శాస్త్ర నమూనాలను తయారుచేసి వాటిని గురించి వివరించారు. కూడిక, తీసివేత, గుణింతం, బాగాహారం గుర్తులకు సంబంధించిన వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం 'మ్యాథ్స్ క్లబ్' లో బాగంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత శాస్త్ర నమూనాలను పరిశీలించారు. పిల్లల్లో గణిత శాస్త్రంలో కూడా ఎంతో సృజనాత్మకత ఉందని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చన్న బసయ్య, సుమ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణకు ప్రణాళికలు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

సరైన ప్రణాళికలతో అధికారులు కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ మండలి సమావేశాల ద్వారా రైతుల సమస్యలను పరిష్కారించడానికి అవకాశం ఉన్నదని తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో జగనన్న పాల వెల్లువ పథకంపై పాడి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఉద్యానవన పంటలపై రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే బ్యాంకర్ల సమావేశం నందు వ్యవసాయ అనుబంధ రంగాల శాఖలపై రుణాలు అందజేయడానికి చర్చించడం జరుగుతుందని,అందుకు సంబంధిత అధికారులు నివేదికలు అందజేయాలని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల ఉపయోగపడాలని సంకల్పంతో వ్యవసాయ శాఖ ద్వారా వివిధ పథకాలను గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నదని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా త్వరలో ఎరువులు, విత్తనాలతో పాటు పురుగు మందులను కూడా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 32 మండలాలు ఉండగా ప్రభుత్వం 21 మండలాలను మాత్రమే కరవు మండలాలుగా ప్రకటించిందని, అందువల్ల మిగిలిన 11 మండలాలను కూడా కరవు మండలాలుగా ప్రకటించే విధంగా గత నెలలో జరిగిన సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా రైతులు లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని కోరారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు రైతులకు చేరువ చేసేందుకు అధికారులు కృషి చెయాలన్నారు. పొట్టేళ్ళ పెంపకం, కోళ్ళ పెంపకం, పిగ్గరీ వంటి వాటిని అభివృద్ధి చేసేందుకు రైతులకు ఋణ సౌకర్యం బ్యాంకుల ద్వారా అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలు మరియు చిరుధాన్యాల సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఇందు కోసం రైతులకు ప్రభుత్వం ద్వార ప్రోత్సాహకాలను అందించాలని కోరారు.

## నార్త్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం కళ్యాణదుర్గం నార్త్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాయల్ వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు గణిత విద్యా బోధనకై విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా గణితం ఏ విధంగా సులభతరంగా అవగతం చేసుకునేలా విద్యార్థులచే విద్యార్థులచే వివిధ రూపాల్లో నృత్యం గేయాలు ఆటపాటలతో కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు సులభతరంగా గణిత ఆసక్తిని పెంచే విధంగా కార్యక్రమాలు ఆసక్తికరంగా నిర్వహించారు. అదేవిధంగా గణిత దిగ్గజం గణిత శాస్త్రవేత్త అయినా శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులకు తెలియజేస్తూ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయులు శివన్న, నిర్మల, హేమలత, రాజేశ్వరి, పద్మావతి, విజయ్ కుమారి, లావణ్య, షకీలా, మల్లారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

**డి హీరేహల్, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి



ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శ్రీనివాస్ అయ్యంగార్ రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పుష్పవతి, నాగరాజు మరియు మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు కష్టపడి పని చేసే తత్వాన్ని అలవడించుకుని ముందుకు సాగి జీవితాలను ఉజ్వలంగా మార్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల దేశం పట్ల గౌరవం భక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. తర్వాత విద్యార్థులు రూపొందించిన గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చాలా ఆసక్తిగా అన్ని ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాస్‌పోర్టు పోయినది

కదిరి పట్టణంలోని బుడిగే ఖాదర్‌బాషా వీధి లో నివాసముంటున్న (డోర్ నెం.9-298) షేక్ మాబున్ని భర్త షేక్ ఆజామోద్దీన్ (లేట్). తనకు పాస్‌పోర్టు నెంబరు యన్. 2457029 కలదు. 08-12-2023న ఓరిజనల్ పాస్‌పోర్టు తన స్వగృహంలో నా కుమార్తె వివాహ సమయం లో ఇల్లును శుభ్రం చేస్తున్నప్పుడు పొరపాటున కనబడడం లేదు. తనతో పాటు కుటుంబ సభ్యులు ఇంటితో పాటు పరిసరాలను తనిఖీ చేయగా కనిపించడం లేదు. కావున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు(పాస్‌పోర్టు) పొందడానికి అనుమతులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. తమపై దయతలచుతారని ఆశిస్తూ..

ఇట్లు
తమ విధేయులు
షేక్. మాబున్ని
సెల్ నెం.9985261541.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్స వాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు సీ.కరుణాకర్ బాబు, ఎంపీ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులకు గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశ్న వినోదం పోటీలు నిర్వహించగా, విద్యార్థులు తమ మేధా శక్తిని కనబరిచారు. విద్యార్థులు చేసిన నమూనాలను చక్కగా వివరించారు. తల్లిదండ్రులు వాటిని తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు న్యాయధికారులగా వ్యవహరించి విద్యార్థులను ఉత్తేజపరిచినందుకు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## మక్కా యాత్రికుల ను సన్మానించిన హీరాపురం ఫయాజ్ బాష

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణం లోని టైలర్స్ కానీ చెందిన దాదా కలందర్ ఆయనతోపాటు ముగ్గురు ముస్లిం సోదరులు శుక్రవారం మక్కాయాత్రకు బయలుదేరు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆహ్వానం మేరకు ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్, వైయస్సార్ సిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు హీరాపురం ఫయాజ్ భాష హాజరై మక్కా యాత్రికులను పూలమాల తో సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఒకసారైనా మక్కా యాత్రకు వెళ్లాలని జీవితాన్ని పవిత్రం చేసుకోవాలని అన్నారు.



## బ్రహ్మోత్సవాల నిర్వహణపై ప్రచారం కరువు

మొదటి పేజీ తరువాయి




దేవాలయ అభివృద్ధికి ఉపయో గించిన చరిత్ర లేదు . బ్రహ్మో త్సవాల నిర్వహణకు అయ్యే ఖర్చులు కూడా భక్తాదులే భరించడానికి ముందుకు వచ్చినప్పటికీ వారికికేటాయిం చకుండా కొద్దిమంది దళారులకు కేటాయించి ఆ మేరన దేవదాయ సొమ్మును దోచేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్న యి .మైక్ సెట్ నిర్వహణ ,లైటింగ్ డెకరేషన్ తదితర వాటికి భక్తులు ముందుకు వచ్చి వ్యయ ఖర్చులు భరిస్తామని ముందుకు వస్తున్నప్పటికీ వారికి అవకాశం కల్పించకుండా దేవాదాయ శాఖ పరిధిలో కొద్దిమందికి టెండర్ వేసినట్లు గారిడీ చేసి అయిన కాడికి దోచుకుం టున్నారన్న ఆరోపణలు బలంగావినిపిస్తున్నాయి . ముఖ్యంగా బ్రహ్మోత్సవాల నిర్వహణకు గతంలో గోడపత్రికలు ,కరపత్రాలు, ప్రచార రథం ఏర్పాటు చేసి విస్తృతంగా గతంలో నిర్వహించేవారు .అయితే ప్రస్తుతం వచ్చిన ఈవో బాధ్యతలు చేపట్టి నుంచి ఇవన్నీ కూడా తెర మరగవుతు న్నాయి తద్వారా భక్తాదులు తగ్గు ముఖం పడుతున్నారన్న ఆరోపణలు కూడా వ్యక్తంఅవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా దేవదాయ శాఖ ఉన్నతాధికారులు నిద్ర మత్తున వీడి బ్రహ్మోత్సవాల నిర్వహణను కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా చూస్తూ, మరో ప్రక్క భక్తుల మనోభావాలనుపరిరక్షించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

### వ్యాసరచన పోటీలో

## రాష్ట్రస్థాయికి విద్యార్థిని ఎంపిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో బెలుగుప్ప మండలానికి చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. గురువారం రోజు అనంతపురంలో జరిగినటువంటి జిల్లా స్థాయి వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి వై. ఈశ్వరి అనే విద్యార్థిని వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయికి ప్రథమ స్థానంలో ఎంపిక కాబడినది. ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ నెల 24వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో బెలుగుప్ప ఉన్నత పాఠశాల విద్యార్థి వై ఈశ్వరి పాల్గొంటుందని రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు.



## ప్రభుత్వ మోసంపై కళ్ళకు గంతులు కట్టుకుని సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన

### మద్దతు తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత, ఉద్యోగ సంఘాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎస్ ఏ జెఎసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద మూడవ రోజు సమ్మె నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ మోసం పై కళ్లకు గంతలు కట్టుకొని ఉద్యోగులు నిరసన చేశారు. మూడవ రోజు కూడా జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాల యాలు మూసివేసి కార్యాలయం మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు.ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం మాజీ మంత్రి పరిటాల సునీత మద్దతు గా మాట్లాడారు. అనంతరం తో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సమ్మెకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్రిస్వామి, టిఎన్టియు ఎస్ నాయకులు పోతుల నరసింహులు , ఏపీటీఎఫ్ 1938 అధ్యక్ష కార్యదర్శులు రవి శ్రీనివాస్ రెడ్డి సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ తదితరులు మద్దతు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వైసిపి ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దని మండిపడ్డారు. డేటా ఏంటి ఆపరేటర్లు ,ఎంఐ కోఆర్డినేటర్లు మండల అకౌంటెంట్లు సిఆర్పిలు మెసెంజర్లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ,ఐ ఈ అర్‌టిలు,సైట్ ఇంజనీర్లు డిపివో సిబ్బంది మరియు కె జి భి వి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యమములో మనోహర్ ,సిఆర్పి నాయకులు అంజన్ రాజు, మహేష్ ,దేవి, రామాంజనేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్ రెడ్డి నవీన్,విష్ణు , మండల్ లెవెల్ అకౌంటెంట్ శేషు, శ్రీదేవి, మెసెంజర్ కుంటప్ప, లింగరాజు, ఎంఐఎస్ కోఆర్డినేట్ లు విజయ భాస్కర్, సునీత పిటిఐలు రాజేష్, విజయ కుమార్ డిపివో సిబ్బంది లావణ్య, మణి, ఐఈఅర్‌టి లు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగే, దొంగ దొంగ అంటున్న రామగిరి వైఎస్ఆర్ సీపీనాయకులు

### వైకాపా ప్రజా ప్రతినిధికొందరు అధికారులతో కలిసి ప్రభుత్వ భూమిపై వైకాపా పార్టీ గద్దలు







**అనంతపురం,మేజర్ న్యూస్:** ఎకరాకు రూ.50 వేల చొప్పున ఇప్పటివరకు రూ.రెండు కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. వీటిపై సంజాయిషీ ఇవ్వకుండా కళ్ళుండి కబోదులా పరిటాల కుటుంబం పైఅక్కసు వెళ్ళగకుతున్నారని మండల టీడీపీ రామగిరి నాయకులు విమర్శించారు. ఇసుక అమ్ముకున్నారు, హౌసింగ్ లో అవినీతి నీరు చెట్టు లో అవినీతి అంటున్నారు, మీరుగత 4సంవత్సరాల 7నెలలు అధికారంలో ఉండి ప్రతిపక్షంలో ఉండే నాయకులను కేసులతో ఇబ్బంది పెట్టే మీరు అవినీతిపై చర్య తీసుకోకుండా ఏం పీకుతున్నారని మేము అడుగుతున్నాం, ఈ మండలంలో కుప్పం తో పాటు పోటీపడి ఎమ్మార్వో,ఎండిఓ,వ్యవసాయ ఆఫీసును బీసీ గురుకుల పాఠశాలలను పోలీస్ స్టేషన్లను, కాలేజీలను, కార్మిక భవనములను ఇంకా చాలా ఆఫీసులను టీడీపీ హయాంలో నిర్మిస్తే అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక తోలితే అది ఇసుక మాఫియానా అని ప్రశ్నించారు.ఈ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు వర్షాలతో డ్యాం నిండిందని.. మీరు గేట్లు ఎత్తడానికి వెళ్లి రెండు గేట్లు విరగొట్టినారు గేట్ల విరిగిన శబ్దానికి మీరు మీ కార్యకర్తలు భయపడి పరుగులు తీయలేదా విరిగిన గేట్లు మరమ్మత్తు చేయాలని గుర్తుకు రాలేదా,డ్యాం లోని 63 అడుగుల నీటిని వృధా చేసింది మీరు కాదా ప్రకాష్ రెడ్డి. నీరు లేక బోర్లు ఎండిపోతున్నాయి రైతుల ఉసురు ఊరికే పోదు ప్రకాష్ రెడ్డి ఇప్పటికైనా గేట్లు మరమ్మతు చేయండి. ఇప్పటికైనా నిజా నిజాలను తెలుసుకొనిమాట్లాడితే బాగుంటుందని మండల నాయ కులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్, రైతు సంఘం అధ్యక్షులు అక్కలప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పోతన్న, ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేష్ నాయుడు, ఎస్టి సెల్ నాయకులు శ్రీరాం నాయక్, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు . గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శీన, కుంటిమద్ది గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్,కందిబేడల ముత్యాలప్ప,నాగేంద్ర, సంజీవ, ఎద్దు ముత్యాలు, చంద్రమోహన,క్రాంతి,గంగిరెడ్డి,మనోహర రఘు ,తిప్పన్న మరియుతెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఢిల్లీలో ప్రీ రిపబ్లిక్ క్యాంపునకు ఎంపికైన జేఎన్టీయూ విద్యార్థినికి అభినందన

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఢిల్లీ ప్రీ రిపబ్లిక్ పేరేడ్ క్యాంపుకు ఎంపిక కాబడిన వై.యామిని యాదవ్ ను అబినందిస్తూ ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. ఎంపికైన అమ్మాయి జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ నాలుగవ సంవత్సరం చదువుతుందని, ఈ నెల 31న బయలుదేరి పోయి నెల రోజుల పాటు ఢిల్లీ ప్రీ రిపబ్లిక్ పేరేడ్ క్యాంపులో పాల్గొంటుం దని, మరల జనవరి 31న 31 ఢిల్లీ నుండి తిరుగు ప్రయాణమై అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకుంటుం దని తెలిపారు. ఈ సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన, రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, ఆచార్య యన్. విశాలి, ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. శారద ,కే. ధనుంజయ నాయుడు ఎంపికైన విద్యార్థినిని అబినంధించారు.

### శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా

## గణిత దినోత్సవ వేడుకలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సి.ఇ.ఓ. కె. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గణితము దినచర్యలో ఒక భాగమని, ఉదయం లేచినప్పటి నుండి పడుకునే వరకు ఉపయోగపడుతుందని మరియు ప్రతి పోటీ పరీక్షలలో రాణించాలంటే గణిత శాస్త్రంలో పట్టు సాధించాలని, గణితమును సాధన చేసినట్లయితే దాని కంటే సులభంగా ఏ సబ్జెక్టు ఉండదని కావున విద్యార్థులందరూ సాధన ద్వారా గణిత మాధుర్యాన్ని అనుభవించాలని కోరారు. అలాగే సర్వ శాస్త్రాలకు తల్లి వంటిది గణితం, అటువంటి గణిత శాస్త్రానికి పుట్టినిల్లు భారత దేశము మరియు గణితంలో కీలకమైన సున్నాను(0) కనుగొన్నది మన మన భారతీయులే అని విద్యార్థులకు తెలియచేశారు. పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసినటువంటి మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ నందు విద్యార్థులు రూపొందించినటువంటి గణిత శాస్త్ర నమూనాలు ఎంతో అందంగాను అర్థవంతంగానూ ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## రూ. 70 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కదిరి అనంతపురం మెయిన్ రోడ్డు నుండి ఎర్రదొడ్డి తాండా వరకు రూ. 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డు ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఎన్నో గ్రామాలకు మం చి రహదాలను నిర్మిం చుకున్నామన్నారు. రహదారి నిర్మాణంలో నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా మంచి మన్నిక కలిగిన రోడ్లను నియోజకవర్గ వ్యాప్తం గా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలిగామన్నారు. నేడు రూ. 70 లక్షల రూపాయలతో నిర్మిం చిన రోడ్డును ప్రారంభిం చుకున్నామన్నారు. గత 30 సంవత్స రాలలో ఎన్నడూ వేయనటువంటి రోడ్ల ను కదిరి నియోజ కవర్గంలో వేసి చూపిం చామన్నారు. వీటన్ని టిని చూసి ఓర్వలేని దుష్ట చతుష్టయాలు జగనన్న పై బురదజల్లే కార్యక్రమాలు చేస్తు న్నారన్నారు. వీటిని ప్రజలు తిప్పి కొట్టి, రాబోయే 2024 ఎన్ని కలలో జగనన్న లక్ష్యమైన 175 స్థానా లను గెలిపించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, కృష్ణా నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆల్ ఆంధ్ర డ్రైవర్ల సదస్సుకు ప్రతి ఒక్కడ్రైవర్లు తప్పక విచ్చేయండి...

### ఆల్ ఆంధ్ర డ్రైవర్ల అసోసియేషన్ సభ్యుల

**చెన్నేకొత్తపల్లి : (మేజర్ న్యూస్) :** మండల వ్యాప్తంగా వందలాదిమంది డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో డ్రైవర్ల ఐక్యతను చాటుతూ ఆంధ్ర రాష్ట్ర డ్రైవర్స్ మరియు క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి డ్రైవర్స్ అవగాహన సదస్సును ఈ ఆదివారం అనగా 24 వ తేదీన నిర్వహించనున్నట్లు డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు హాజరవుతారని సభ్యులు తెలిపారు. కావున 24వ తేదీన మండల కేంద్రం నందుగల ఎంపీడీవో కార్యాలయ ఆవరణం నందు మార్కెట్ వద్దకు ప్రతి డ్రైవర్ మరియు క్లీనర్లు తప్పకుండా హాజరై తమకున్న సమస్యలను అధిగమించే దిశగా అడుగులు వేయవచ్చని వారు పేర్కొన్నారు.

## వయోజనులకు ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ



**పరిగి, మేజర్ న్యూస్ :** వయోజనులకు ఉచిత కళ్ళజోళ్ల పంపిణీలో భాగంగా 30/09/2023 నుండి 18/10/2023 వరకు పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల వారిగా జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష "కార్యక్రమం లో గుర్తించిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన కళ్ల జోళ్లను ఊటుకూరు, బీచిగానిపల్లి, ఎర్రగుంట మరియు హొన్నంపల్లి కేంద్రాలలో 102మంది లబ్ది దారులకు వైద్యాధికారుల ఆధ్వర్యంలో సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు పంపిణీ చేయడమైనది. మిగిలిన లబ్ధిదారులకు కూడా సరఫరా అయిన పిమ్మట పంపిణీ చేయబడును. కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్యులు స్వరూప రెడ్డి, సురేష్, రూబీలు, పర్యవేక్షకులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలో అంగన్‌వాడి కార్మికులు 11వ రోజు సమ్మె సందర్భంగా వారికి చిలమత్తూరు జనసేన పార్టీ వారికి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు చిన్న ప్రవీణ్ జిల్లా కార్యదర్శి ఎవి రమణ మాట్లాడుతూ అంగణవాడి కార్మికల సేవలను గుర్తించి వారి న్యాయపరమైన డిమాండ్లు ఏవి అయితే ఉన్నాయో అలాగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చలని వారు డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పోరాటాలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగ ఉంటుంది అని తెలియజేస్తూ 11 రోజులు నుండి సమ్మెలో ఉన్న కార్మికులకు చిలమత్తూరు జనసేన పార్టీ నాయకులు వారి భోజన సౌకర్యం కోసం 5 వేలు రూపాయిలు విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు అగ్గి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మూర్తి, లేపాక్షి మండల నాయకుడు లోకేష్, సంయుక్త కార్యదర్శి రంగనాథ్, ధర్మేంద్ర, మండల నాయకులు జయచంద్ర, హరి, బాబజాన్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** జనవరి 7న జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను శుక్రవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి చేతుల మీదుగా జిపిఎస్ జాతీ య ఉపాధ్యక్షుడు జి మల్లికార్జున నాయక్, రాష్ట్ర యువజన నాయకులు డి.భాస్కర్ నాయక్, డి.సుమతి భాస్కర్ నాయక్ ఆవిష్కరింప చేశారు. రాష్ట్రంలోని గిరిజ నుల హక్కుల పరిర క్షణకు ప్రభుత్వం అహ ర్నిశలు కృషి చేస్తుం దని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లి కార్జున నాయక్, ఆధ్వ ర్యంలో వచ్చేనెల 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షే త్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రి కలను ఎమ్మెల్యే చేతు ల మీదుగా ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడు తూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకా లను అందిపుచ్చు కోవాలని సూచిం చారు. గిరిజనులు హక్కుల పరిరక్షణ ధ్యేయంగా కలిసి కట్టుగా ముందుకెళ్తే మరింత అభివృద్ధి చెందుతారని అన్నా రు. రాష్ట్రంలోని ఉన్న గిరిజనులు సంకటి తమై సభ విజయ వంతం చేయాల న్నారు. ప్రభుత్వం తరఫున,సిద్ధారెడ్డి కుటుంబం అన్ని విధాల సహాయ సహ కారాలు ఉంటుందని తెలిపారు. రేపు జరగబోయే గిరిజన శంఖారావం కార్యక్ర మం విజయవంతం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో గిరిజ నుల ఉద్యోగుల సం ఘం నాయకులు దశర థ్ నాయక్ జిపిఎస్ కదిరి పట్టణ అధ్య క్షుడు అంజి నాయక్, శ్రీరాములు నాయక్, తది తరులు పాల్గొన్నారు.



## గణితంలో కీలకమైన సున్నా సంఖ్యను కనుగొన్నది భారత్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అన్ని శాస్త్రాలకు మూలమైనటువంటి గణిత శాస్త్రంలో ప్రపం చానికి సున్నా సంఖ్య ను అందించిన ఘనత భారతదేశ అని, అనా ది నుండి నేటి వరకు మన దేశంలో ఎందరో మేధావులు గణితంలో నూతన ఆవిష్కరణలు రూపొందించి ప్రపం చానికి అందించారని శుక్రవారం స్థానిక శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ కిషోర్ పేర్కొ న్నారు. తమిళనా డులో పేద ఇంట జన్మించిన రామా ను జన్ అయ్యంగార్ గణితంలో తనకున్న మేధా సంపత్తి ద్వారా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని, చిరుప్రాయము నుండి తుది శ్వాస వదిలే వరకు గణితంలో ఎన్నో సూత్రాలను కనుగొన్నారన్నారు. గణిత శాస్త్రంలో ప్రపం చ స్థాయిలో అత్యు న్నత కృషి చేసినం దుకు ఆయనకు ప్రఖ్యాత ఫీల్డ్ మెడల్ అందించడం జరిగిం దన్నారు. గణిత శాస్త్రా నికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా డిసెంబర్ 22 ఆయన జయంతిని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం గా జరుపు కోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠ శాల విద్యార్థులు వివిధ రకాల గణిత ఆకృతులు, సూత్రా లకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. అలాగే డిసెం బర్ 21 నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ,ద్వితీ య స్థానాలు పొందిన స్థానిక పాఠశాల విద్యా ర్థులు ప్రణయ్, జూనైర్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు దివాకర్, షఫీ ఉల్లా, దివాన్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ వాడకంపై డెమో

### - రైతులకు అవగాహన



**రొళ్ల, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం హెుట్టెబెట్ట గ్రామంలో డ్రోన్ ఉపయోగించు విధానం పై డెమో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ కృష్ణప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ విజయ్ కుమార్, సర్పంచ్ ప్రకాష్, వైస్ సర్పంచ్ కాటప్ప ,మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి , విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అపర్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## చెకుముకి పరిక్ష విజేత లయోలా పాఠశాల

**లేపాక్షి మేజర్ న్యూస్:** స్థానిక నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీల్లో లయోలా పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. ఈసందర్భంగా ఎంఈఓ నాగరాజు మాట్లాడుతు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పదాన్ని అలవరుచు కోవాలని తెలిపారు. అనంతరం విజేతలుగా నిలిచిన మనోజ్, నవ్యశ్రీ, సాయిచరణ్ ను అభినందించి సర్టిపికెట్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.






## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**రొళ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులచే గణితం కు సంబందించిన 50 నమూనాలను తయారు చేయించి ప్రదర్శన లో వుంచారు. విద్యార్థులు చేసిన నమూనాలు బాగా ఆకట్టుకొన్నాయి. ఈసందర్బంగా పాఠశాల పరిపాలన అధికారి యోగనంద మాట్లాడు తూ భారతదేశపు గర్వించదగ్గ వ్యక్తి గణిత శాస్త్రంలో ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించిన శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజుని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. తమిళనాడులో జన్మించిన రామానుజన్ భారతదేశంతో పాటు ప్రపంచానికి సైతం తన మేధస్సును పంచిపెట్టారు. పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. చిన్న వయసులోనే గణితం పట్ల ప్రకృతి సిద్ధమైన ప్రతిభ కనబరిచేవాడని 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరన్నారు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ సంఖ్య శాస్త్రం అనంత శ్రేణులు అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడని తెలిపారు. రామానుజం ను విద్యార్థిని విద్యార్థుల ఆదర్శంగా తీసుకుని గణితంలోఎంత రాణిస్తారో అంతే ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాల ధరించిన అయ్యప్ప స్వాములు ఘనంగా మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రావతి నది ఒడ్డున వున్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పాల్గొనడం జరిగింది. ఉదయం నుంచే దేవాలయంలో హోమాలు, యజ్ఞాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొనగా వారందరికి నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ విచ్చేయగా ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని కోరుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జయరాంనాయక్, సర్పంచ్ సరోజా నాగేనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, గంగంపల్లి నాగభూషన్‌రెడ్డి, రంగారెడ్డి, తులసిరాంతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుకొండ దర్గా సామాజిక సేవా పురస్కారాల ప్రదానం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో ప్రసిద్దిగాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రొద్దీన్ దర్గా 751వ ఉరుసు సందర్భంగా అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మరియు ఆలిండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ సంయుక్త ఆధ్వర్యంలో పెనుకొండ దర్గా సందల్ మహల్ నందు వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా, డి.యస్.పి హుస్సేన్ పీర చేతుల మీదుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 50మంది సామాజిక సేవకులు, రక్తదాతలకు, పెనుకొండ దర్గా సామాజిక సేవా పురస్కారాలు ప్రధానం చేశారు. పురస్కారాలు అందుకున్నవారిలో పెనుకొండ మిట్టాంజనేయ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు కె.శ్రీనివాసులు, పెనుకొండ యం.క్యూ.ఎ.గ్లోబల్ ట్రస్ట్ ఛైర్మెన్ జి.కలీముల్లా, బ్రహ్మకుమారి డా.హేమలత సిస్టర్, పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు, మాణిక్యం ఇసాక్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా హరిప్రసాద్ యాదవ్, మడకశిర దలిత హక్కుల పోరోట సమితి, హనుమంతు తదితరులకు పురస్కారాలు అందజేసారు. డిఎస్పీ హుస్సేన్ పీర మాట్లాడుతూ బాబయ్య స్వామి ఉరుసు సందర్భంగా ఉత్తమ సామాజిక వేత్తలను గుర్తించి పీఠాధిపతి చేతుల మధదుగా పురస్కారాలు అందజేయటం అభినందనీయం. కులాలకు మతాలకు అతీతంగా మనమంతా ఒక్కటై సామాజిక సేవలో మరింత చురుకుగా భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని, మనందరిలో సమైక్యతా సౌభ్రాతృత్వం పెరగాలని పిలుపునిచ్చారు. వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా మాట్లాడుతూ నాడు 700సంవత్సరాల క్రితం బాబా ఫక్రొద్దీన్ సిస్తాన్ నుంచి పెనుకొండ కు వచ్చి పెనుకొండలో జైనులను క్రైస్తవులను, హిందువులను కలుపుకొని మతసామరస్యాన్ని చాటారు.వారి ఆశిస్సులతో మేము వివిధ మతపెద్దలను కలుపుకొని మతసామరస్యాన్ని చాటే ప్రయత్నం చేస్తున్నాము అని ఈ మా ప్రయత్నంలో సామాజిక సేవకులందరూ పాలుపంచుకోవాలని అన్నారు. జాబిలి చాంద్ బాషా, ఉమర్ ఫారూక్ ఖాన్,రవిశంకర్ గురూజి, మాజి సర్పంచ్ శ్రీనివాసులు, హేమలత సిస్టర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు తాజ్ బాబా శిష్యబృందం, పకీర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటింగ్ విధానంపై అవగాహన

**- ఆర్డీవో రమేష్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో 2024 సంవత్సరంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్న అంశంపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డి ఏ ఓ కతిజున్ కుబ్రా యంత్ర పరికరాలైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్, యూనిట్ , వివిపాట్ లపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన అరుణ్ వెంకట సాయినాథ్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దుర్గా నగర్ లో చంద్రశేఖర్, వరలక్ష్మీల కుమారుడు ఎన్. అరుణ్ వెంకట సాయినాథ్ ఎస్సైగా ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. అరుణ్ వెంకట సాయినాథ తల్లిదండ్రులు చేనేత కార్మికులు గా ఉంటూ చదివించారు. అరుణ్ వెంకట సాయినాథ్ పదవ తరగతి జీవానందలో, ఇంటర్ను సాయి కృపలో, డిగ్రీని అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో ఉంటూ ఎన్సిసిగా కూడా కొనసాగించారు. హైదరాబాదులోని విఎన్ఆర్ లాజిక్స్ లో 8 నెలలు ఎస్సై కోచింగ్ తీసుకోవడం జరిగింది. అతి చిన్న వయసులో మొదటిసారి ఏపీ ఎస్పీ ఎస్సైగా ఎంపిక కాబడటంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అబ్బాయి విద్యార్థి దశ నుంచే కృషి, పట్టుదలతో పేదరికం కూడా జయించి సాధించిన విజయంగా వారు తెలిపారు. తదుపరి తోటి మిత్రులు, దుర్గా నగర్ ప్రజలు ఎంపికైన అరుణ్ వెంకట సాయినాథుని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువగళం విజయవంతం అయ్యింది

**-సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి బికె పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను, యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని పోలీట్ బ్యూరో సభ్యులు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ లను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్ఆర్ సీపీకి ఓటమి భయం పుట్టుకుందని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఈ సభ యువగలం ముగింపు కాదు, ఇది ఒక నూతన నవచకం ప్రారంభాన్ని సూచిస్తుందని సీఎం జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దులు కొట్టే వరకు సాగేయుద్ధం ఇది అని తెలియజేశారు. జగన్ రెడ్డి అక్రమాలకు అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందని తెలియజేస్తూ ఇది జగన్ రెడ్డి అహంకారానికి ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిమడుగు వెంకట రాముడు, గుట్టూరు నాగరాజు, ఆదిశేషు, రామచంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నసనకోట గురుకుల

# పాఠశాల ప్రిన్సిపాల్‌గా అమీనా..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని నసనకోట లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బిసి బడుగు బలహీన వర్గాలకు అండగా గురుకుల పాఠశాలను నిర్మించడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా అమీనా బేగం గురువారం బాధ్యతలను తీసుకున్నారు. ప్రిన్సిపాల్ అమీనా విలేకరులతో మాట్లాడుతూ నేను అన్నమయ్య జిల్లా కలికిరి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో పీజీటీ హిందీ ఉపాధ్యాయునిగా పనిచేసేదాన్ని, ప్రమోషన్ లో భాగంగా ఇక్కడికి ప్రిన్సిపాల్ గా నియమించబడ్డానని ఆమె తెలిపారు. ఆమె మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించడానికి 100% కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రిన్సిపాల్ కు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## జాతీయ రహదారిని దిగ్బంధించిన అంగన్వాడి వర్కర్లు




**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** సమస్యలు పరిశీలించాలని గత 12 రోజులుగా చేపట్టిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జాతీయ రహదారిని దిగ్బంధించారు. శుక్రవారం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టి వాహనాలు రాకపోకలను అడ్డుకున్నారు. శ్రామిక మహిళా అధ్యక్షురాలు దిల్షాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యల పరిష్కరించమంటే మొద్దు నిద్ర పోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి అంగన్వాడీలకు తీపి కబురు అందించాలని డిమాండ్ చేశారు. 30 నిమిషాల పాటు పర్మిషన్ ఇచ్చిన పోలీసులు ఐదు నిమిషాల్లోనే నిరసన ముగియాలంటే పోలీసులను ప్రశ్నించారు. అప్పటికే నాలుగు రోడ్ల వైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో నిరసన అనంతరం ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బత్తలపల్లి పోలీసులు చేశారు. ఈ కార్యక్రమంలో సోమర వాసంతి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటాము .మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ అమీనా బేగం మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరిని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ మేధస్సును పెంచుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. అలాగే శ్రీనివాసన్ రామానుజన్ యొక్క విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మునిరత్నమ్మ, ప్రమీల, లతా దేవి ,గణిత ఉపాధ్యాయులు సుస్మిత, అరుణ, నాగజ్యోతి, అనిత మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయ వెంకటేశులు

# భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం సానిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త బోయ వెంకటేశులు గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ వారి నివాసం వద్దకు చేరుకొని వెంకటేశులు మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రొద్దం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జిలు ధరించి మజ్దూర్ అసోషియేషన్ ఉద్యోగులు నిరసన



**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వంలోకి విలీనం కాబడిన ఆర్టీసీ ఉద్యో గులకు వేతన బకాయి లను వెంటనే చెల్లిం చాలని నేషనల్ మజ్దూ ర్ యూనిటీ అసోషి యేషన్ ఉద్యోగులు శుక్రవారం ఎర్రబ్యా డ్జిలు ధరించి నిరశన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కోర్కెలదినం పాటించి, అపరిష్కృతంగా వున్న ఆర్టీసీ ఉద్యోగుల బకా యిలు, కేడర్ స్ట్రెంత్ సమస్యలు, ఆర్జిత సెలవులు, రొక్కుము, ఆరోగ్య సమస్యలు, కారుణ్యనియమకాలు, కొత్త బస్సుల కొను గోలు, పదోన్నతులపైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమము కదిరి డిపో కార్యదర్శి బైరిశె ట్టి, రీజినల్ నాయ కుడు ప్రభాకర్ రెడ్డి, జీవ్లానాయక్, సోమ శేఖర్, ఈశ్వర్ రెడ్డి, నాగమణి తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ షిర్డి సాయి హైస్కూల్‌లో గణిత దినోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అడపాల వీధిలో ఉన్న శ్రీ షిర్డి సాయి హైస్కూల్ లో శుక్రవారం కరస్పాం డెంట్ పసుపులేటి సురేష్ కుమార్ అధ్య క్షతన గణిత దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం శ్రీ షిర్డి సాయి హైస్కూల్ మైదానంలో శ్రీనివాస రామానుజన్ అనే పేరుతో విద్యార్థు లందరూ మానవ హారంగా ఏర్పడి, గణి త పితామహుడు శ్రీనివాస రామానుజన్ ను గుర్తు చేసుకోవడం జరిగింది. ఆ తర్వాత విద్యార్థులు తయారు చేసినటువంటి గణిత మోడల్స్ ను ప్రదర్శిం చడం జరిగింది. రకరకాల చార్ట్ లను ప్రదర్శించి పాఠశాల తల్లిదండ్రులకు చూపిం చడం జరిగింది. ఈ ప్రదర్శనను తిలకిం చిన విద్యాభిమానులు పిల్లల ప్రతిభను చూసి కొనియాడారు. కరస్పాండెంట్ పసుపులేటి సురేష్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హరీష్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీనివాసన్ రామా నుజన్ గణితం లో ఎన్నో సూత్రాలు కనుగొని, మ్యాథ్స్ మేధా విగా చరిత్రలో నిలిచిపోయారని ప్రిన్సి పాల్ యం.యస్. కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎరుకుల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశా లలో గణిత ఉపాధ్యా యులు బాదుల్లా, ప్రసాద్ రావు, అంజలి, రేష్మ ల ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఉపాధ్యా యులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏడాది డిసెంబర్ 22న గణిత దినోత్సవం నిర్వహిస్తారని తెలియ జేశారు. రామానుజన్ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాం చిన గొప్ప గణిత మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలి పారు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయ మైన శిక్షణ లేకపో యినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనం త శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమై న కృషి చేశారన్నారు. . అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనాలు, నృత్యా లు ఆకట్టుకున్నాయి. ఇదే సందర్భంలో గణిత ఉపాధ్యా యుల ను తోటి ఉపాధ్యా యులు దుశ్శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాజీ మంత్రి పల్లె మద్దతు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సమగ్ర అభయాన్ ఉద్యోగస్తుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో వారి తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ప్రతి వ్యవస్థలోనూ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఇంత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసన చేపడుతున్న ముఖ్యమంత్రి మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని,ఇంతటి నిరంకుశంగా వ్యవహరించటం సరికాదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలు తక్షణమే పరిష్కరించాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచి పర్మనెంట్ చేయాలని, పదవి విరమణ సమయంలో రావాల్సిన బెనిఫిట్స్ తో పాటు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు.



# బిజెపి నూతన పట్టణ కమిటీ ఎంపిక



**కదిరి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పట్టణ నూతన కమిటిని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగా ధర్, సీనియర్ నాయ కులు రొద్దం ఉత్తం రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి బుదిలి సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హస్నాపురం చంటి , జిల్లా కార్యదర్శిలు మేకల నాగార్జున, విడగొట్టు అశోక్, కన్వీనర్ అసెంబ్లీ కన్వీనర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆనంద్, మైనార్టీ నాయకుడు మైనుద్దీన్, కో కన్వీనర్ ఆదినా రాయణ, నంది శెట్టి బాబు హాజరయ్యారు. పట్టణ బిజెపి అధ్య క్షులు కొత్త రమేష్, టౌన్ ఇంచార్జ్, డియల్ ఆంజనేయులు ,అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు శాసనసభ ఎన్నికల్లో బిజెపి బలో పేతం దిశగా పార్టీని సంస్థాగతంగా, నిర్మిం చడానికి అన్ని విధాల ఆలోచించి, చాలా మంది కొత్త యువ కులకు పార్టీలో ప్రధాన బాధ్యతలు అప్పగిం చడం జరిగిందన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా బిజెపి సమాలోచ నల తో, అందరి సమ న్వయంతో ఈ కొత్త కమిటీ ముందుకు వెళుతుందని సీనియర్ నాయకులు విశ్వా సాన్ని వ్యక్తం చేశారు. నూతన కమిటీ పట్టణ ఉపాధ్య క్షులుగా ఆవుల శంకర, తిమ్మరాజు , శ్రీనివా సులు, నాగ మల్లారెడ్డి, త్రివేణి ,కోశాధికారి, లక్ష్మన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు ,రవిచంద్ర నాయుడు ,భరత్ కుమార్, కార్యదర్శు లుగా నారాయణ రాజ్, భాస్కర్ , పురు షోత్తం, విశ్వనాథ్, భారతి , మోర్చాల అధ్యక్షులు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ్ కిరణ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రవణమ్మ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఇలియాజ్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మధు ఎస్సీ మోర్చా అధ్యక్షులు సత్యమ య్య ఎస్టీ మోర్చా అధ్యక్షులు దివాకర్ నాయక్, పట్టణ కార్య వర్గ సభ్యులుగా 16 మందిని నియమించారు.

# రోడ్డు ఎక్కిన అంగన్వాడీలు

### - ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన

### - 11వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**మడకశిర మేజర్ న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం కు 11వ రోజుకు చేరింది . రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మడకశిర పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి వెళ్లి అంగన్వాడి లు మడకశిర – అమరాపురం ప్రధాన రహదారిపై బైటాయించి గంట పాటు నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ రోడ్డు కిరువైపులా కూర్చొని ఆందోళన చేశారు . పోలీసులు సర్ది చెప్పడంతో ర్యాలీ ని కొనసాగిస్తు పట్టణంలోని గల్లీల్లో తమ కోర్కెలు పరిష్కరించాలని గళం విప్పారు .ఇంత జరుగుతున్న వీరికి అధికార పార్టీ నుంచి ఏ మాత్రం సానుకూల స్పందన లేకపోవడం స్థానిక నేతల వల్ల కూడా ఉపశమనం లభించకపోవడంతో రోజురోజుకు వైవిధ్య భరితమైన సమ్మెను నిర్వహిస్తూ తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్తున్నారు .వేతనాన్ని 26 వేల రూపాయలు పెంచాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్ అమలు చేయాలని,ఉద్యోగ విరమణ వయసు, 62 ఏళ్లకు పెంచాలని, గ్రాడ్యూటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి ,ఉష, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### లక్ష రూపాయలు విరాళం అందజేత

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకటి మానిపల్లిలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ సీతారామ స్వామి దేవాలయ నిర్మాణానికి కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆలయ నిర్మాణ భూమి పూజ నిర్వహిం చారు. అనంతరం ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళము అందిం చారు. మంచి మనసు తో ఆలయ నిర్మాణా నికి లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి గ్రామస్తులతో పాటు ఆ ప్రాంత నాయకులు కార్యకర్తలు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్య కర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆదిశేషు సర్ప వాహనంపై మణికంఠుడు దర్శనం

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తప ల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి నవరాత్రి ఉత్సవ కార్య క్రమంలో భాగంగా 7వరోజు శు క్రవారం ప్రత్యేకంగా అలంకరిం చిన ఆది సర్ప వాహ నంపై శ్రీమణికం ఠస్వామి వారిని వడ్డివారిపల్లి,ఎం.కొత్తపల్లి, ఓడిచెరువు తది తర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వ హించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. మామ్మిళ్ల కుంట్లపల్లికి చెందిన సచివాలయం సర్వే యర్ అశోక్ సోదరుడు వినోద్ కుమార్ వందలాది మంది భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు రాత్రి పూట అల్పా హారం బిక్ష ఫోటో స్టూడియో ఆదర్స్ ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.



## వశిష్ట పాఠశాలలో మినీ క్రిస్మస్ వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని వశిష్ట ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో శుక్ర వారం ఆ పాఠశాల కరస్పాం డెంట్ పిట్టా శివ శంకర్ రెడ్డి, సిబ్బం ది కలిసి శుక్రవారం క్రిస్మస్ పండగను పుర స్కరించుకొని మినీ క్రిస్మస్ వేడుక లను జరుపుకున్నారు. పిల్లలకు క్రిస్మస్ తాత, వేషధారణలతో అలం కరించి, ఏసుక్రీస్తు శాంతి కోసం తన జీవి తాన్ని దారపోశాడని, అందుకనే క్రిస్మస్ పండుగను అనవా తిగా జరుపుకోవడం జరుగుతుందని తెలి పారు. విద్యార్థులు శాంతా క్లాస్ వేషధా రణలతో చిన్నపిల్లలను ఆకట్టుకుంది. శాంతికి ప్రతిరూపమే క్రిస్మస్ పండు గని కరస్పాండెంట్ పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రవీణ్, మోహన్ రెడ్డి, గంగాధర్, రాజశేఖర్ తదితరులున్నారు.



## విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం



**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కదిరి ఎంవీఐ వర ప్రసాద్ విద్యార్థులకు రహదారి భద్రత మీద అవగాహన కల్పిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రాజు అధ్యక్షత నిర్వహిం చగా ఎం వి ఐ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. పాఠశాల విద్యార్థులకు రహదారి భద్రత మీద అవగా హన కల్పించారు. అందులో మోటార్ సైకిల్ నడిపేటపుడు హెల్మెట్ ఉపయోగం గురించి, కారు నడిపే టప్పుడు సీట్ బెల్ట్ ప్రాముఖ్యత గురించి, రహదారి సూచనల గురించి తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావా లని ప్రమాదాల నివార ణలో ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. రహదారి భద్రత ఆవశ్యకత, సూచనల మీద ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యా ర్థినులకు సుజుకి డీలర్ ప్రశాంత్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. సమావేశంలో ఉపా ధ్యాయులు పాల్గొ న్నారు.

# రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని యర్ర దొడ్డి గ్రామ సచివా లయం నందు నూత నంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ ను, మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి 2 వేల కుటుంబాలకు ఒక సచివాలయంను, రైతు భరోసా కేంద్రాన్ని మరియు హెల్త్ క్లినిక్ లను నిర్మించుకొని, ప్రభుత్వ సేవలను ప్రజల చేంతకు చేర్చార న్నారు. ప్రతి పేదవానికి మెరుగైన వైద్యాన్ని అందజేయాలన్న ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతంలోనే హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందజే యడం జరుగుతు న్న దన్నారు. ప్రతి మండల పరిధిలో ప్రైమరీ హెల్త్ క్లినిక్ లను అందు బాటులోకి తీసుకు రావడంతో పాటు అత్యాధునికమైన సదుపాయాలతో పూర్తిస్థాయి సిబ్బం దితో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వ వైద్యశాల లో అందు బాటులోకి తీసుకు రావడం జరిగింద న్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యన్ని అందజేయడం జరుగు తుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను జగన్మో హన్ రెడ్డి చేపట్టి దేశం మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దారన్నారు. ప్రజలకు ఫ్లోరైడ్ రహిత మంచినీటిని అందిం చడమే లక్ష్యంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజా అభివృ ద్దే తన ధ్యేయంగా కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. మంచి భవ నాలను నిర్మించిన కాంట్రాక్టర్లను అందులకు సహక రించిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే అభినం దించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో అంజనప్ప, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి వైఎస్ఆ ర్సిపి నాయకులు, పంచాయతీ కార్య దర్శులు, సచివా లయ సిబ్బంది, ఆర్బికే సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాధిత రైతులను పట్టించుకోరా??




-పవర్ ప్లాంట్ రావడం సంతోషమే

-భూములు ఇచ్చిన రైతుల పరిస్థితులు ఫ్యాక్టరీ వారు పట్టించుకోరు

-ఉద్యోగం కోసం వెళ్తే ఫ్యాక్టరీ గేట్ వద్ద రైతుల అవమానిస్తున్నారు

-ప్రజాభిప్రాయ సేకరణలో పలు గ్రామస్తుల ఆవేదన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమలపాడు చింతలయపల్లి కుందనకోట గ్రామాల వద్ద న్యూ అండ్ రంబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం చింతలపల్లి కొత్త వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి కాలుష్య నివారణ అధికారులు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ హైడ్రో పవర్ ఉత్పత్తి దరఖాస్తు వచ్చిందని ఇందుకు 359. 57 హెక్టార్లలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు ఎందుకు మీ అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈ వీడియో ముందుకు వచ్చి చెప్పాలని లేదా రాతపూర్వకంగా ఇవ్వాలని మూడు గ్రామాల ప్రజలకు ఆర్డీవో సూచించారు ఇందుకు పలువురు రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు రావడం సంతోషమేనని అయితే పనులు పూర్తి అయిపోయాక మా పొలాలు తీసుకొని మేము ఉద్యోగాల కోసం వెళితే మమ్మల్ని గేటు వద్ద ఉంచే అవమానిస్తున్నారని ఇప్పటికే జరుగుతున్నాయని మీ మాటలు ఎలా నమ్మాలంటూ అధికారులు ప్రశ్నించారు మరికొందరు ఎకరాకు ఎంత డబ్బులు ఇస్తారని మాకు ఏమైనా జాబులు వస్తాయని మా పిల్లలు ఎక్కువ చదువుకున్నారని వారు భవిష్యత్తు ఎలా ఉంటుందని మా బంగారు లాంటి పొలాలు మీ చేతిలో పెట్టి మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయలేమన్నారు మాకు మంచి జరుగుతుందని హామీ ఇస్తేనే మా పొలాలు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదన్నారు అంతేకాక 46 76. కోట్లతో ఈ ప్రాజెక్టు పనులు పనులు ప్రారంభిస్తామని అధికారులు అన్నారు ముఖ్యంగా టిడిపి నాయకుడు చౌవ్వా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీరు ప్రాజెక్టు పెట్టడం అందరికీ ఆనందమేనని మీ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతులు చిన్నచూపు చూడం తగదని వారికి విద్య ఆలయాలు రోడ్లు నీటి ట్యాంకులు ముఖ్యమన్నారు ఎక్కడో చాగల్లు పెండేకల్లు కింద ఉన్న రిజర్వాయర్ డ్యామ్ నుంచి నీరు తెస్తామన్నారు తప్ప అక్కడ అంత పరిస్థితి లేదని ప్రస్తుతం రెండు నిండితే 20వేల ఎకరాల సాగులోకి వస్తాయని కాదు ప్రస్తుతానికి నిండలేదని అయితే మీరు అక్కడి నుంచి ఇక్కడికి నేను తెస్తే 200 ఎకరాల పరిస్థితి మాటేంటని అక్కడ రైతులు నాశనం కావాల్సిందే అంటూ ఒక వంతు అధికారులపై చిందులు తోకారు ఏది ఏమైనా మీరు ప్రాజెక్టులు పెట్టడం అందుకు 1000 ఎకరాలు భూమి అవసరమని సుమారుగా పని ప్రారంభంలో ఐదు వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్తున్నారు పనులు పూర్తయితే కనీసం వెయ్యి మందికి కూడా మీరు పనులు ఇవ్వలేరన్నారు ముఖ్యంగా పవర్ ప్లాంట్ పూర్తయితే అందులో పక్క రాష్ట్రాల నుంచి మనుషులు పిలిపించుకుని వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు తప్ప బంగారు లాంటి భూములు ఇచ్చిన వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని వారు అన్నారు ప్రస్తుతం మండలంలో రెండు సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నాయని అక్కడ కూడా పరిస్థితి రైతులకు ఎదురవుతుందని గోపాల్ రెడ్డి అన్నారు ఏదేమైనా కుందనకోట కమలపాడు చింతలయపల్లి గ్రామాలకు అభివృద్ధి పీట వేయాలని వాళ్ళు అడిగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని పలువురు తెలిపారు. ఏదేమైనా ప్రజాభిప్రాయ సేకరణ వాడి వేడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వై వెంకట్రాంరెడ్డి, బాలా రమేష్, బాబు బ్రహ్మానంద రెడ్డి మరియు టిడిపి నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, ఎస్సీ ఎస్సీ కన్వీనర్ గండికోట, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి భారీగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాలవా!.. చిల్లర రాజకీయాలు మానండి

రాయదుర్గం, మేజర్‌న్యూస్ :

ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డికి హంపారెడ్డి అనే వ్యక్తి బంధువు అయినప్పటికీ అతను 2014 ,2019 ఎన్నికల్లో రామచంద్రా రెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడం జరిగింది. ఆ రోజు నుండి ఈనాటి వరకు రోజూ కాపు రామచంద్రా రెడ్డి గురించి వ్యతిరేకంగా మాట్లాడుతూనే ఉన్నాడని వైకాపా నాయకుడు డి.నాగిరెడ్డి తెలిపారు. హంపారెడ్డి వ్యాపారం ఏమిటి అతని ఆదాయం ఏమిటి అతనికి ఉన్న ఆస్తులు ఏమిటి ఆస్తులు ఎప్పుడు ఎలా కూడగట్టుకున్నాడో అనే వివరాలు తెలుసుకోవాలనీ అప్పుడు అన్నీ అర్థం అవుతాయన్నారు. కాలవ శ్రీనివాసులు వెనకేసుకుని వస్తున్న హంపారెడ్డి రోజూ తనకు తెలిసిన వాళ్ళకి ఫోన్ చేసి కాపును బూతులు తిడుతూ ఉంటాడనీ,చాలా మంది రికార్డు కూడా చేసుకున్నారన్నారు.కాలువ శ్రీనివాసులుకు గెలుస్తాడని ఊరూవాడా ప్రచారం చేశాడనీ ఇప్పటి వరకు వారి ధైర్యమేమిటో మాకు అర్థం కాలేదనీ, కానీ ఇప్పుడు అర్థం అయింది దీని వెనకాల కాలవ ఉన్నాడని.హంపారెడ్డి కుటుంబ తో ఆయన రహస్యంగా కలుస్తున్నట్లు రాయదుర్గం లో చాలా మంది మాట్లాడుకుంటు న్నారన్నారు. 2019 ఎన్నికల సమయంలో కాపు రామచంద్రారెడ్డి ఇంటిలో డబ్బులు ఉన్నాయని హంపా రెడ్డి అతని భార్య ద్వారా మీకు సమాచారం రావడంతోనే వారి మాటలు నమ్మి మీరు కాపు రామచంద్రారెడ్డి ఇంటి పై పోలీసులతో దాడి చేయించి సోదాలు చేయించావు. ఈ విషయాన్ని కూడా రాయదుర్గం ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారన్నారు. ఒకకప్పుడు కాలవ దుర్మార్గమైన ఆరోపణలు చేసి ఇంట్లో భార్య భర్తల మధ్య కూడా చిచ్చు పెట్టి వారిని విడదీసి కూడా రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నాడనీ ఇప్పటికైనా మంచి బుద్దితో మెలగాలని డి.నాగిరెడ్డి, కాలవశ్రీనివాసులుకు హితవు పలికారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు.
విడపనకల్లు, పుట్లూరు

## ఆధునిక స్టడీ హాలును ప్రారంభించిన

# జిల్లా పరిషత్ చైర్ పర్సన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంధాలయం లోని ఆధునిక స్టడీ హాల్ విభాగం ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గ్రంధాలలో అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఎల్‌ఎం ఉమా మోహన్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయిన తర్వాత జిల్లా లోని గ్రంధాలయాలు కట్టించడం, ఆధునికరించడం జరుగుతుందన్నారు. పోటీ పరీక్షల కు సంబందించిన పుస్తకాలు తెప్పించి విద్యార్థులకు కావలసిన మెటీరియల్స్ తెప్పించి అందుబాటులో ఉంచుతున్నారని కొనియాడారు.

ఈకార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి , కార్యదర్శి పి. రమ , మాజీ అధ్యక్షులు ఎల్ ఎం మోహన్ రెడ్డి , ఎల్ ఎం విష్ణు వర్ధన్ రెడ్డి వై. సి. పి జిల్లా అధికార ప్రతినిధి, వి. సుబ్బ రత్నమ్మ ఉప గ్రంధాలయ అధికారి,గ్రంథపాలకులు, కేంద్ర గ్రంధాలయసిబ్బంది, కార్యాలయ సిబ్బంది, గ్రంధాలయ పాఠకులు, నాయకులు పాల్గొన్నారు.

# చేనేతల డిమాండ్స్‌కు ఆమోదం తెలిపిన ఏఐసీసీ,పిసిసి

**-రాష్ట్ర చేనేత అధ్యక్షుడు రంగన్న అశ్వర్థ నారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేనేత కార్మికులు చేనేత పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రధానమైన ఆరు డిమాండ్లను రాష్ట్ర చేనేత అధ్యక్షులు రంగన అశ్వత్ నారాయణ పిసిసి లోను, ఏఐసీసీ లోను రాత రూపకంగా తెలియజేయగా, వాటిని ఆ కమిటీ వెనువెంటనే ఆమోదం తెలిపిందని రంగన్న అశ్వత్థ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తొలుత శివానగర్లోని చేనేత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమను ఇంతవరకు ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అందుకే అధిష్టానానికి తెలపడం జరిగిందన్నారు. అధిష్టానం ఆ డిమాండ్స్ ను అంగీకరించి ఆమోదం తెలపడం నిజంగా సంతోష్దాయకమని తెలిపారు. ఆ డిమాండ్లో సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో హ్యాండ్లూమ్ డిప్లమా యూనివర్సిటీను ఏర్పాటు చేయాలని, కర్ణాటక సిల్క్ బోర్డ్ తరహాలో ఆంధ్ర సిల్క్ బోర్డు కావాలని, ముడిసరుకు రాయితీ నెలకు 2000 రూపాయల నుండి 3000 రూపాయలకు పెంచాలని, చేనేతలకు 45 సంవత్సరాలకే పెన్షన్ 3000 రూపాయలు అందించాలని, చేనేతకు జీఎస్టీని మినహాయింపు ఇవ్వాలని, చేనేతలకు ముద్ర లోన్స్ ను సత్వరంగా బ్యాంకుల ద్వారా అందించి ఆదుకోవాలని వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఈ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు.

# ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్న ఉమర్‌ఖాన్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సేవలో పాల్గొన్న వారికి ఉత్తమ సామాజిక సేవా పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తేదేపా మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్‌కు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పెనుకొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టాగా టిప్పుసుల్తాన్ యునైటెడ్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఖాన్, సత్యసాయి జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా, డిఎస్పీ హుసెన్‌పీరాలు ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ సమయంలో సామాజిక సేవ చేయడంతో పాటు రక్తదానం, ఆక్సిజన్ అందించి ఎంతో మందిని ప్రాణాలకు కాపాడిన దాతలను సన్మానించడం ఆనందదాయకమని దీనిలో భాఘంగానే గోరంట్ల మండలంలో ఉత్తమ సేవలందించిన ఉమర్‌ఖాన్‌కు అభినందనలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ యోగా ఆధ్యాత్మిక గురువు రవి శంకర్, ప్రముఖులు జంబు శీను, బ్రహ్మకుమారి హేమలత, దళిత హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు హనుమంతు, జన విజ్ఞాన వేదిక సభ్యులు డా. హరిప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### యువ గళం విజయవంతం..

# శ్రేణులలో నూతన ఉత్సాహం

**-ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువ గళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం నిండిందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ పేర్కొన్నారు. శుక్రవారం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ నియంతృత్వ, నిరంకుశ విధానాలకు నిరసనగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువ గళం పాదయాత్ర వైకాపా ప్రభుత్వం పెట్టిన ఎన్నో ఆంక్షలను దాటుకొని ప్రజాదరణ పొంది విజయనగరం జిల్లాలో ముగింపు కార్యక్రమం నిర్వహించుకున్న శుభ సందర్భంగా తరలివచ్చిన అశేష జనవాహిని జై జై ధ్వనాల మధ్య జరుపుకున్న ముగింపు కార్యక్రమం విజయవంతం అయిందని, ఈ సభ ద్వారా వైకాపా శ్రేణులలో భయం పుట్టుకొచ్చిందన్నారు. దానిని మించి చింతపల్లిలో నిర్వహించాలి అనుకున్న ముఖ్యమంత్రి పర్యటన వెల వెల బోయిందన్నారు. ప్రజలను అధికార దర్పంతో ప్రజలను వందలాది వాహనాలలో తరలించారన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎంతో అవసరమని ఏపీ ప్రజలకు గుర్తించుకున్నారన్నారు. అందుకే తెదేపా కార్యక్రమాలు ఏది చేపట్టిన బ్రహ్మరథం పడుతున్నారని కొనియాడారు.

## చీరలను పంపిణీ చేసిన సర్పంచ్



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో సర్పంచ్ మీనిగా నాగరాజు శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా రామగిరి చర్చిలో కేకును కట్ చేసి, ప్రార్థనలను నిర్వహించారు. అలాగే రామగిరి పంచాయతీ పరిధిలో ఉన్న క్రిస్టియన్ మహిళలకు నాగరాజు చేతుల మీదుగా చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత సర్పంచ్ మీ నిగ నాగరాజును పాస్టర్లు సన్మానించారు.

# పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థి మణికంఠ కేనా?




**అనంతపురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తులో భాగంగా జిల్లాలో జనసేన పార్టీకి రెండు టికెట్లు కావాలని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ పట్టుపట్టాడు అందులో భాగంగానే అనంతపురం జిల్లాలో గుంతకల్లు నియోజకవర్గం పొత్తులో భాగంగా జనసేన పార్టీకి ఇస్తారని ప్రచారం జరుగుతున్నది. ఈ మధ్యకాలంలోనే జనసేన పార్టీ గుంతకల్ ఇన్చార్జిగా వాసగిరి మణికంఠ పేరును జనసేన అభ్యర్థిగా మాజీ ఎంపీ కాపు సంక్షేమ సైనా వ్యవస్థాపకుడు హరినామ జోగయ్య విడుదల చేసిన పార్టీ పరిశీలక జాబితాలో పేరు ఉండటం విశేషం ఎందుకంటే యువకుడు విద్యావంతుడు వ్యాపారవేత నిత్యం ఏదో ఒక సామాజిక సేవ చేస్తూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే ప్రజా సమస్యలు బలమైన గలం వినిపిస్తూ పోరాటాలు చేస్తున్నారని నియోజకవర్గంలో చాలామంది పవన్ కళ్యాణ్ అభిమానులు చిరు అభిమానులు గతంలో కొన్ని సంవత్సరాల నుండి గుంతకల్ నియోజకవర్గానికి ఒక పేరు ప్రతిష్ట తెచ్చినది. ఈ అభిమానం వేళలో ఉన్నందున జనసేన పార్టీ,పరిశీలనలో ఉందని జన సైనికులు తెలియజేశారు ఏది ఏమైనా గతంలో కూడా జనసేన పార్టీకి రాయలసీమలోని గుంతకల్ నియోజకవర్గం లో అత్యధిక ఓట్లు రావడం జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రథసప్తమి పోస్టర్ల ఆవిష్కరణ.. ఫిబ్రవరి 16న రథసప్తమి



**ఉరవకొండ,మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక ప్రసిద్ధ సూర్య దేవాల యం రథసప్తమి ఉత్సవాలు 2024 ఫిబ్రవరి 15, 16 తేదీలలో జరగనున్నట్లు సూర్యనారాయణ సేవా సమితి ఒక ప్రకటనలో తెలిపారు. రథసప్తమి ఉత్సవాల పోస్టర్లను సూర్యనారాయణ స్వామి సేవాసమితి అధ్యక్షులు చిరంజీవి, ప్రతినిధులు మహేంద్ర గౌడ్ గ్రామస్తులతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. సూర్య దేవాలయం రథసప్తమి ఉత్సవ నిర్వహణ ఆలయ కమిటీ పర్యవేక్షణలో జరుగుతుందని సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి విలేకరులకు తెలిపారు. ఆలయ నిర్వహణకు సంబంధించి సమస్య కోర్టులో ఉన్నందున దేవదాయ శాఖ తమ పరిధిలోకి తీసుకోవడం సరికాదని, అలాంటి చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రథసప్తమి ఉత్సవాలను సూర్యనారాయణ సేవా సమితి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

### అంగన్వాడి సమస్యలను

# ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి

**- అంగన్వాడి వర్కర్స్ యూనియన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 12 రోజు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుండి కళాజ్యోతి సర్కిల్. పి ఆర్ టి సర్కిల్ మీదుగా. గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీనగర్ సర్కిల్లో, రాస్తారోకో నిర్వహించారు. కార్యకర్తలనుద్దేశించి సిఐటియు నాయకులు మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ప్రెస్ మీట్ లో మాట్లాడినటువంటి అంశాలు.అంగన్వాడీలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదుఅని,దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం సిఐటియు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. గురువారం జరిగిన చర్చల్లో భాగంగా స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ 16కోట్లు చీరలకు ఇచ్చామని చెప్పటం సిగ్గుచేటన్నారు. మొబైల్ ఫోన్లకు 85 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పారు. అదిసెంటర్ల నిర్వహణకు సంబంధించినది అని, 12 కోట్లు రీఛార్జి కోసం ఇస్తున్నామని చెప్తున్నారు కానీ ఇప్పటికీ ఆ మొబైల్స్ జిబీ, ర్యామ్ పనిచేయక అంగన్వాడిలు తమ సొంత మొబైల్స్ తో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనేక పర్యాయములు ప్రభుత్వానికి. గ్యాస్, ఆకు కూరలు, కూరగాయలు, పోపుదినుసులకు కోట్ల రూపాయలు మిగులుతాయని ప్రీస్కూల్ పిల్లలకు పి పి-1,2 బోధించవచ్చని యూనియన్లుగా అనేక పర్యాయములు. చెప్పినప్పటికీ టేక్ హోమ్ రేషన్ ప్రవేశపెట్టా డం జరిగిందన్నారు. మరి దీనికి సంబంధించి ఎఫ్.ఆర్.ఎస్. యాప్ అదనంగా తెచ్చి తీవ్ర సమస్యలు ఉత్పన్నం చేశారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని నాలుగున్నర సంవత్సరాల నుండి అనేక పర్యాయములు సంబంధిత అధికారులకు, మంత్రివర్యులకు తెలియజేసినప్పటికీ నేటికి వేతనాలు పెంచ లేకపోవడం దారుణమన్నారు. పర్యవేక్షకులు చింతా ప్రతాప రెడ్డి అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి నోటికి వచ్చిన విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని తెలిపారు. చింతా ప్రతాప రెడ్డి అనవసరపు వ్యాఖ్యలు వెంటనే మానుకోవాలి. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చింతా ప్రతాపరెడ్డి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటియు నాయకులు అయుబ్ ఖాన్, ఆదినారాయణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు సీనియర్ నాయకులు బాషా, షేక్షావలి, వెంకటస్వామి, అంగన్వాడి కార్యకర్తలు పోతక్క, దీనా, అనిత, కృష్ణవేణి, రత్నమ్మ, భువనేశ్వరి, రాజేశ్వరి, లలిత పాల్గొన్నారు.



# జనవరి 5న విజయవాడలో మాదిగ మహా సభకు తరలి రండి

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీ న విజయవాడ లో జరుగు "మాదిగ మహా సభ" కరపత్రాలను బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల ఐక్యత చాటేలా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్ ఆధ్వర్యంలో జరుగుతున్న మాదిగ మహాసభకువేలాది మంది మాదిగ విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శాంత కుమార్, బీజేవైఎం జోనల్ ఇంచార్జ్ సూర్య , అసెంబ్లీ ఇంచార్జ్ దేవరాజు ,బీజేపీ జిల్లా నాయకులు ఆదినారాయణ , మల్లారెడ్డి , సోము , ఎస్సీ మోర్చా నాయకులు కళ్యాణ్, రమేష్, మండల అధ్యక్షులు రాందాస్, ఆంజనేయులు, కారేగౌడ్ మండల దళిత నాయకులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను

# వెంటనే నెరవేర్చాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీ నరసింహులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె మూడవరోజు కొనసాగింది. ఈ సమ్మెకు పోతుల లక్ష్మీ నరసింహులు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మూడు పర్యాయాలు వేతనాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.కొన్ని రోజులుగా అంగనవాడి అక్క చెల్లెమ్మలు ,మూడు రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు రాబోయే రోజులలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పడుతున్న ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల కనికరం చూపకుండా కక్షసాదింపు ధోరణితో వెళ్లడం తగదని హెచ్చరించారు .వైసిపి ఎమ్మెల్యేలకు,మంత్రులకు ,ఎంపీలకు జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సమయం ఉంది కానీ ,ఉద్యోగ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కారం చేసేందుకు సమయం లేదని తెలిపారు. మీ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టిఎన్టియుసి ఎల్లవేళలా తమకు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంచకు వడ్డే వెంకటేష్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సిరివాటి వన్నూరు,శివాజీ నగర అధ్యక్షులు పూల బాషా,టైలర్ యూనియన్ నాయకులు ముత్యాలు,భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు మంజుల నారాయణ,నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగనాథ్ నాయకులు కుల్లాయప్ప తదితరులు మద్దతు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

### ఆర్థిక సాయం అందజేసిన మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రవంకపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సుధాకర్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మృతుడి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఈ మంత్రి పల్లె రూ 5000 ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందించారు. తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. నల్లమడ ఎస్సీ కాలనీకి చెందిన గంగన్న మృతి చెందగా వారి కుటుం బాన్ని మాజీ మంత్రి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. బీసీ కాలనీకి చెందిన ఇందిరమ్మ కుటుం బాన్ని మాజీ మంత్రి పల్లె పరామర్శించి ఆర్థిక సాయం అందిం చారు. వారి వెంట టిడిపి కన్వీనర్ మైలేశంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, గన్ రెడ్డి, మల్లికార్జున, బాబావలి, అబ్బాస్ ఖాన్, మంజునాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గజ్జల అమర్, గంగాద్రి, శివారెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### బాల్య వివాహాలు అరికడదాం

### - ఆడబిడ్డలని కాపాడదాం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం బచ్చేహల్లి గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత" అనే కార్యక్రమం ఆర్ డి టి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి మరియు చెడు స్పర్శల ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ డి టి కళ్యాణదుర్గం రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని వనజ అక్కమ్మ, మండల విద్యాధికారిని శ్రీమతి వాని దేవి పాల్గొన్నారు. ఆర్ డి టి కళ్యాణదుర్గం రీజినల్ డైరెక్టర్ శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు. అందులో బాగాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేసారు అంతే కాకుండా ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిని శ్రీమతి వనజ అక్కమ్మ గారు మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ కర్నాటక సరిహద్దు మండలాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఆర్ డి టి సంస్థ ఏర్పాటు చేస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలు తల్లిదండ్రుల మరియు పిల్లల ఆలోచనలలో మంచి మార్పును తీసుకొస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యదికారిని వాని దేవి, ఆర్ డి టి శెట్టూరు ఏరియా టీం లీడర్ బాష, ఆర్ డి టి సి ఓ ఓబులేసు, పంచాయతి సెక్రటరీ మల్లికార్జున, ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు ఆంథోని రాజు, ఉపాధ్యాయులు శంకరయ్య, సురేష్ కుమార్, బాబు సుభాహన్, గంగిరెడ్డి, నిర్మల మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# గ్రూపు తగాదాలతో నాకు అన్యాయం చేశారు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి రోడ్డు లో ఉన్న కనకదాసు కళ్యాణమండపంలో తాను లైటింగ్, సౌండ్ సిస్టం పనిను ఒప్పందం తీసుకుని చేస్తున్నానని, అయితే కురుబ సంఘం నాయకుల మధ్య గ్రూప్ తగదాలతో గడువు తీరకముందే నన్ను తొలగించి, నా పొట్ట కొట్టారని బాధితుడు సుధాకర్ శనివారం ఆవేదన వ్యక్తం చేశాడు. ఏడాది సెప్టెంబర్ 19న లైటింగ్, సౌండ్ సిస్టంను రెండు లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి, ప్రతి ఫంక్షన్ కి మాట్లాడుతున్న అమౌంట్ లో 25% కళ్యాణ మండపానికి ఇవ్వాలని తాను ఒప్పందం చేసుకున్నానని తెలిపారు. అయితే ఇటీవల కొత్తగా కనకదాస కళ్యాణ మండపం ను వేలం వేశారని, ఆ తర్వాత నన్ను తొలగించి, వేరే మతస్తులైన వారికి పని ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలం పాట అగ్రిమెంట్లో కురుబ కులస్తులకే పని ఇస్తామని చెప్పి, ఇప్పుడు వేరే మతస్తులకు ఇవ్వడం అన్యాయమన్నారు. తాను కురుబ కులాస్తునిగా శ్రీ భక్త కనకదాస కళ్యాణ మండపంలో ఏ కురుబ కులస్తులు మీటింగ్ జరిగిన...లైటింగ్ సౌండ్ సిస్టం నేను ఫ్రీగా పని చేశానన్నారు. కురుబ సంఘం అధ్యక్షులు, ఏ పార్టీ రాజకీయ నాయకులకు తొత్తులుగా ఉండకుండా సామాన్యమైన కురుబలను ఎన్నుకోవాలని కోరారు. తనకు న్యాయం చేయాలని కురుబ ప్రజలను ఆయన కోరారు.



### అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతుగా

# ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తాం

### ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల పలు సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా శుక్రవారం కళ్యాణదుర్గం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో చేపడుతున్న అంగన్వాడీల ధర్నాకు ఏపీటీఎఫ్ సంఘీభావం తెలియజేస్తున్నామని జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పట్ల అవలంబిస్తున్న ధోరణి సరైంది కాదని ఇలాంటి నిరంకుశ నిర్లక్ష్య ధోరణి వైఖరి పట్ల ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని రాయల్ వెంకటేష్ పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు నిర్వహించిన మహోన్నత పోరు తర్వాత ఈ అంగన్వాడీల ఉద్యమం అగ్రభాగంగా నిలిచిందని రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది అంగన్వాడీలు కార్మికులు కదం తొక్కి కదిలి వచ్చి ఉద్యమ జ్వాలను మహోన్నతంగా రగిలిస్తున్నారని ఇది ఎంతోమంది ఉపాధ్యాయులు కార్మికులకు మనోధైర్యాన్నిస్తుందని ఇలాంటి మీ ఉద్యమ స్ఫూర్తి కి ఏపీటీఎఫ్ ఎప్పుడు అండ గా ఉంటుందని మీ వెనుక అన్ని ప్రజా సంఘాలు ఉద్యోగ కార్మిక వర్గాలు సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఇన్ని రోజులపాటు ఉద్యమాన్ని కొనసాగించడం అభినందనీయమని అంగన్వాడీల షరతులకు లోబడి మీ సమస్యలు పరిష్కరించే వరకు ఇలాగే కొనసాగిస్తే ప్రభుత్వం దిగిరాక తప్పదని ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవులు, గౌరవ అధ్యక్షులు రాపా నారాయణస్వామి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, రమేష్, నాయకులు నాగార్జున, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం గొప్ప కార్యం

## శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అన్నదానం గొప్ప కార్యమని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదనమోహనరెడ్డి పేర్కొన్నారు. తన భార్య ఉమ్మడి ప్రతిమారెడ్డి పుట్టినరోజు సందర్భంగా.. శుక్రవారం మొదటిరోడ్డులోని కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయ అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారణ భక్తులకు ఉమ్మడి మదనమోహన్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్పస్వామి, శివస్వామి, భవాని మాలధారణ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మొదటి రోడ్డులోని శివాలయంలో 41 రోజులపాటు అన్నదాన కమిటీ సభ్యులు మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప కార్యమన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులైన నగరపాలక సంస్థ స్టాండిరగ్ కమిటీ మెంబర్ గంగన లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులు, ఏఎంసీ శీన తదితరులను అభినందించారు. కార్యక్రమంలో ఫుడ్‌సేఫ్టీ అడ్వయిజర్ కమిటీ మెంబర్ గుజ్జల లక్ష్మణ్ కుమార్, మహేష్, ఆనందరెడ్డి, రాజశేఖర్, మహ్మానందరెడ్డి, హర్ష, హరి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉష శ్రీ చరణ్ వ్యాఖ్యలపై అంగన్వాడీల నిరసన

## సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ తన శాఖ పట్ల అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని, అంగన్వాడీ కార్యకర్తల వేతనాలను పెంచాలని, గ్రాటు టి అమలు చేయాలని కోరితే పరిశీలిస్తామని, సమ్మెకు ఇది సమయం కాదని చెప్పడం మంత్రి అవగాహన రాహిత్యమే అని విమర్శించారు. అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఉరవకొండలో సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం తో 11 రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీలు రోడ్డుపై పెద్ద ఎత్తున బైఠాయించి రహదారిని దిగ్బంధించారు. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది . రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ వారితో మాట్లాడి సమ్మెను విరమింప చేశారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు శ్వేత నాగు, జ్యోతి, నాగమణి, ఖూన్సీ, వరలక్ష్మి, రంగమ్మ, చాముండేశ్వరి, సరస్వతి పాల్గొన్నారు.

# బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో పాఠశాలకు క్రీడ సామాగ్రి వితరణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 – 93 ఎస్ఎస్‌సి బ్యాచ్ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం రాయదుర్గం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓం ప్రకాష్, బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తనలాగే పోలీస్ ఆఫీసర్ కావాలనేటువంటి కోరికతో మరియుక్రీడల్లో రాణించడానికి, శారీరకంగా దృఢంగా ఉండడానికి విద్యార్థులకు 4ఎల్‌బి, 6ఎల్‌బి, 8ఎల్‌బి, 12ఎల్‌బి, షాట్‌పుట్ మరియు 1కెజి, 1.5కెజి, 2కెజి డిస్క్ స్కూల్ కి విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ పాఠశాలకు క్రీడా సామాగ్రి విరాళంగా ఇచ్చిన ఓం ప్రకాష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.



# రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**రాయదుర్గం టౌన్ న్యూస్ :**

ఈనెల 29న అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజేఆర్ కళ్యాణమండపంలో జరుగుతున్న రైతు సంఘం 14వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రాయదుర్గం నియోజకవర్గ తాలూకా కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరువు రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. ఖరీఫ్, ర బిపంటలు పూర్తిగా రైతన్నను నట్టేట ముంచాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కన్నా రైతు ఆత్మహత్యలలో ఏపీ ముందంజలో ఉందన్నారు.రాష్ట్రం మూడో స్థానం జాతీయ నేర గణాంక సంస్థ( ఎన్ సి ఆర్ బి ) లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా గత సంవత్సరం రైతులు రైతు కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేర గణాంక సంస్థ వెల్లడించిందన్నారు. గత సంవత్సరంలో ఆత్మహత్య చేసుకున్న 11.290 మందిలో ఆంధ్రులు 915 మంది వీరిలో రైతన్నలు 309మంది. అని కౌలుదారులు 608. మంది అని లెక్కల ఆత్మహత్యలే. 2019 నుండి సుమారు 20 వేల కోట్లు పైగా పంట నష్టం జరిగితే రైతుగా ప్రభుత్వం ఇచ్చింది మాత్రం 1977 కోట్లు అంటే 10% 2019 అక్టోబర్లో గుంటూరు నుండి శ్రీకాకుళం వరకు తపించిన వరదల వరదలో పత్తి తదితర పంటలు సుమారు 1000 కోట్లు నష్టపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. 2022 లో నాలుగు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 2023 మార్చిలో 22 జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలు పంట నష్టం 1000 కోట్లు పైగా ఉంటే అధికార ప్రభుత్వం 59 వేల ఎకరాలు అని తేల్చింది. ఖరీఫ్లో తీవ్ర దుర్భిక్షం వందేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వర్షాలు 400 మండలాల్లో 30 లక్షల ఎకరాల సాగు తగ్గితే జగన్ ప్రభుత్వం కేవలం 103 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. అప్పుల బాధతో తాళలేక రైతన్నలు పొట్ట చేత పట్టుకుని వలసలు వెళుతున్నారు. వలసలు నివారించడం పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి గురుస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి నాగరాజు, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, సిపిఐ నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

## మంగోటి చెరువును పూర్తిస్థాయిలో నింపండి

## మీ ప్రభుత్వంలో రైతులకు ఏమి న్యాయం జరిగింది

## మరో మూడు నెలలో వచ్చేది మా ప్రభుత్వమే - మండల టిడిపి నాయకులు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ముఖ్యంగా అంగన్వాడి లకు న్యాయం జరగలేదని జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని నిలదీస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తుంటే వైఎస్ఆర్సిపి మండల నాయకులు పదవ తరగతి చదువుకున్నందుకే ఈ ఉద్యోగం ఇచ్చారని హేళనగా మాట్లాడుతున్నారని అంతేగాక అంగన్వాడి తాళాలను అధికారుల చేత పగలగొట్టి ఉద్యోగుల చేత అంగన్వాడిని నడపడం ఎంతవరకు సమంజసమని అంగన్వాడి టీచర్లను కడుపు కొట్టడం భావ్యం కాదని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ ప్రసాద్ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, నాయకులుతిమ్మప్ప, రాధాకృష్ణ, రామ్మోహన్ చౌదరి, విజయ్, మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అంగన్వాడీలకైతేనేమి, ప్రభుత్వ ఉద్యోగస్తులకైతేనేమి వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉద్యోగస్తులను దూరం చేసుకుంటున్నారని ఏ ఉద్యోగస్తులు ఈ ప్రభుత్వానికి ఓటు వేయరని వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగస్తుల సమస్యలు తీరుస్తామని, టీడీపీ ప్రభుత్వం వచ్చి ఉంటే ఆరు నెలల లోపల కాలువ నిర్మాణాలు పూర్తిచేసి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులకు నీటితో నింపేవారమని ఈ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా కాలువలు త్రవ్వలేదని, చెరువులకు నీరు ఇవ్వలేదని కానీ మా ప్రభుత్వంలో రైతులకు మంచి జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజసం అని, మా ప్రభుత్వంలో 10 ఎకరాల పైనున్న రైతులకు కూడా రేషన్ కార్డులు, పింఛన్లు, సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వంలో పది ఎకరాల పైనున్న రైతులకు రేషన్ కార్డు లేదు, సంక్షేమ పథకాలు లేవు, పింఛన్ లేదని ఈ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు, కానీ మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్పందన కార్యక్రమంలో ఆర్టీవోకు సంక్షేమ పథకాల అర్హత 20 ఎకరాలు పెంచండి అని వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగ ఉందన్నారు. నిన్న జరిగిన ట్యాబుల కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ నాయకులంతా పాల్గొన్నారు కానీ గ్రామ సర్పంచ్ ను పిలువ లేదన్నారు, అంతేగాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ల్యాప్ టాప్ ఇస్తామని చెప్పి ట్యాబ్ లతో సర్దుతున్నారని ఈ ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు ఇవ్వడం లేదన్నారు, సర్పంచ్లు నిధులు లేక విలవిలాడుతున్నారని, స్వచ్ఛభారత్ కార్మికులకు నెలలకొద్ది జీతాలు ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, మా ప్రభుత్వంలో మాంగోటి చెరువుకు రెండు నెలలు మరువు పారే విధంగా నీరు ఇచ్చేవారమన్నారు కానీఈ ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో నీరు వదలడం లేదన్నారు. ముందుగా వైఎస్ఆర్సిపి నాయకులు మాంగోటి చెరువుకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇచ్చి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేది నాయుడు, ఆర్మే వెంకటేష్, వీరాంజనేయులు, సుబ్బన్న, వడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# సకల శాస్త్రాలకు మూలం గణితం... ఆర్థిక రంగానికి ఆయువు పట్టు

## మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సకల శాస్త్రాలకు మూలం గణితం అని, అన్ని శాస్త్రాలకు జనని వంటిదని, ఆర్థిక రంగానికి గణితమే ఆయువుపట్టు లాంటిదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం వాలా నాయక్, గణిత ఉపాధ్యాయురాలు డి. విజయ అన్నారు. మండల పరిధిలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగద్విఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు సర్ శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణిత పితామహుడు సర్ శ్రీనివాస రామానుజన్ జన్మదినానికి గుర్తుగా ప్రతి ఏడాది డిసెంబరు 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని ఆధునిక భారతీయ విద్యార్థులు, పరిశోధకులు పుణికి పుచ్చుకోవాలన్నారు. గణితం లేకుండా ఈనాటి ప్రపంచం ఒక్క అడుగైనా ముందుకు వేయలేదని తెలిపారు. దయానందిన సమస్యలకు పరిష్కారం కొనుక్కోవడానికి, శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఉపకరిస్తున్నాయని, ఆ పరిశోధనలకు గణితమే పునాదిగా పేర్కొన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గణితమునకు సంబంధించిన నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె చంద్రశేఖర్, సిఎస్ నాగరత్నమ్మ, సి సువర్ణమ్మ, బి మల్లికార్జున, బి ప్రభాకర్ రెడ్డి, యంఎస్ మీనా, పి వెంకటరమణ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## యువగళం నవశకం సభ విజయవంతం అవడంతో వైసిపి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

### యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ యువగళం ముగింపు సభలో టిడిపి జనసేన కలయికలు అందరూ ఆశీర్వదించడంతో వైసిపి నాయకుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని విమర్శించారు. వైసిపి ఓటమి ఖాయం రాష్ట్రానికి పట్టిన వైసిపి శని వీడే రోజులు దగ్గర పడుతున్నాయని జగన్ ఓటమి ఖాయమని యువగలం సభే అందుకు నిదర్శనమని వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి అఖండ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారని వచ్చే ఎన్నికల్లో యువత వైసిపి కి బుద్ధి చెబుతారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో పాల్గోన్న మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** రాప్తాడు మండల కేంద్రం నందు మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రాప్తాడు గ్రామపంచాయతీ నందు ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పథకాలను సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు పథకాల గురించి వివరిస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం నుంచి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పిల్లల వేణుగోపాల్, ఆత్మకూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపి, సీనియర్ నాయకులు సనప నీళ్లపాల నాగన్న, మైనారిటీ సెల్ నాయకులు బాబా, తదితరులు హాజరై కార్యక్రమం నందు పాల్గొనడం జరిగింది.

## జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రజ్వల్ కు అభినందన

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగర శివారులోని జంతలూరు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ 14వ బెటాలియన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆర్మర్ ఆనంద్ కొడుకు ప్రజ్వల్ నేషనల్ లెవెల్ అండర్ -14 నేషనల్ లెవెల్ ఆర్చరీ గేమ్ లో గోల్డ్ మెడల్ - రెండు , సిల్వర్ మెడల్ -ఒకటి గెలిచి సత్తా చాటాడు. దీంతో శుక్రవారం ఆ విద్యార్థిని కర్నూల్ రేంజ్ ఏపీఎస్పీ డి ఐ జి సిహెచ్ వెంకటేశ్వర్లు, కమాండెంట్ ఆర్ గంగాధర్ రావు , ఇద్దరు కలిసి సన్మానం చేశారు. విద్యార్థి ప్రజ్వల్ ను అభినందిస్తూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, డియస్పి లు రమణమూర్తి , దామోదర్ , అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య పాల్గొన్నారు.



### ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను

# విజయవంతం చేయండి

### డిసెంబర్ 29 న అనంతపురం కేంద్రంగా ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు

### స్థానిక సిపిఐ కార్యాలయంలో కరపత్రాల విడుదల



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ రైతు సంఘం 13 వ జిల్లా మహాసభలు డిసెంబర్ 29 తేదీన అనంతపురం కేంద్రంగా జరగనున్నట్లు, మహాసభలకు జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం ఐదు కల్లు సదాశివ భవన్ లో సంబంధిత కరపత్రాలను సిపిఐ రైతు సంఘం నాయకులు విడుదల చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ పోరాటానికి శ్రీకారం చుట్టడానికి జిల్లా, రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని రైతు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. నల్ల చట్టాల పేరుతో కేంద్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రైతులకు సాగు చేసుకునేందుకు సాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జి బి సి ఆయుకట్టు కింద సాగు చేసుకున్న రైతులకు పంట పూర్తయ్యేంతవరకు సాగు నీరు ఇవ్వలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఇంతవరకు పూర్తి చేయకపోవడం,రైతులు పండించిన అన్ని పంటలకు నష్టపరిహారం కల్పించకపోవడం, ఇలాంటి అనేక సమస్యలపై చర్చించడానికి జిల్లా రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని, అనంతపురం లో జరిగే జిల్లా రైతు సంఘం మహాసభల కు ఉరవకొండ నియోజకవర్గం రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అధ్యక్షులు సుల్తాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం వి వరప్రసాద్, నియోజకవర్గ నాయకులు తలారి మల్లికార్జున, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6న బుక్కరాయసముద్రంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటన

### - వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్

### - అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలి

### - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లాలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి జనవరి 6వ తేదీన రానున్నారని, గవర్నర్ పర్యటన నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం బుక్కరాయస ముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేదీన మండల కేంద్రమైన బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్నారని తెలిపారు. బికేఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం కోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను సకాలంలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, తహసిల్దార్ హరికుమార్, ఎంపీడీవో తేజోష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ గా ఎంపికైన అభ్యర్థిని అభినందించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బైయగాళ్ళ రాజ కుల్లాయప్ప ఎస్సై కి ఎంపికైన సందర్భంగా అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి స్వీట్స్ తినిపించి అభినందించారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. శ్రీరాములు, బి. కుల్లాయప్ప, అగ్రహారం నారాయణ, బి.రాజు, నరసింహులు పాల్గొన్నారు.



## రాజకీయ ప్రాధాన్యత కోసం పోరాడుదాం

### మాదిగల ఆత్మీయ కలయిక సమావేశంలో నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే పార్టీలకే మద్దతు ఉంటుందని జిల్లాలోని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని అంబేద్కర్ భవన్లో మాదిగల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగలకు రిజర్వేషన్ ప్రకారం కేటాయించిన స్థానాల్లో కూడా మా వర్గాలకు సీట్లు కేటాయించకుండా రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. మాదిగలు ఏ రాజకీయ పార్టీలో ఉండి పోటీ చేసిన మొత్తం కులం ప్రజలంతా కలిసి పనిచేసి మన అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మాదిగలకు ఎక్కడ అన్యాయం జరిగినా సంఘాలన్నీ ఐక్యంగా పోరాడి అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు కేపీ నారాయణస్వామి, చిన్న పెద్దన్న, జడ్పిటిసి జూటూరు చంద్ర,అక్కులప్ప, ఎల్లన్న, తిరుపాలు, రవిరాజు,యు రమణ, బంగి ఓబుళపతి, బంగి నాగ, బీకేఎస్ ఆనంద్ చిన్న ఆంజనేయులు, శీనా, రమణ, ప్రకాష్ లతో జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు తరలివచ్చారు.

## యువ గళం సభ సక్సెస్ తో
# వైసీపీలో వణుకు

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సభ సక్సెస్ తో రాష్ట్ర అధికార వైసీపీ ప్రభుత్వంలో వణుకు మొదలైందని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటి మధ్య జయరాం రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ సలహాదారుడుగా ఉంటూ ప్రతినెల ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ ప్రతిపక్షాలను విమర్శించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. జనసేన నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు యువగలం విజయవంతం చేయడంతోనే రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో స్థాపించబడుతుందని నిర్ధారణ అయిపోయిందన్నారు. పాదయాత్రలో వచ్చే ఎన్నికలలో బ్రాందీ షాపులు లేకుండా చేసి ఎన్నికలకు వస్తాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పారు ఇప్పుడు బ్రాందీ షాపులు లేకుండా చేసి ఎన్నికలకు వస్తున్నారా? లేదా? వారం రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామన్నారు చేసినారా? ప్రతి సంవత్సరం నిరుద్యోగస్తులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు ఇచ్చారా? కాంటాక్ట్ ఉద్యోగులకు పర్మనెంట్ చేస్తామన్నారు చేశారా? ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు పెర్మనెంట్ చేస్తామన్నారు చేశారా? అంగన్వాడి అక్కచెల్లెమ్మల సమస్యలు తీర్చారా? ఆశా వర్కర్ల సమస్యలు తీర్చారా? అగ్రిగోల్డ్ సమస్య ఏమైంది? రాష్ట్రానికి ఎన్ని ఫ్యాక్టరీలు తెచ్చారు? ఎంత మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు? రాష్ట్రంలో ఎన్ని జలవనరుల ప్రాజెక్టులు కంప్లీట్ చేశారా? దాదాపు 8 లక్షల కోట్లు అప్పుచేసి? అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపడం ఖాయమని తెలిపారు.

## నేడు ఆర్డీవో
# కార్యాలయం ఎదుట ధర్నా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట సర్వే నెంబర్ 41లో ఇళ్ళ పట్టాలు తీసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో శనివారం అనంతపురం ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళితుల ఇళ్ల స్థలాల్లో వేసుకున్న బండలు పగలుగొట్టిన మాదన్న, లింగామయ్య, డా .శీనా, అర్జునప్ప ల పై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. 41/1,41/3,41/3బి ఎమ్మార్పీఎస్ కార్య కర్తలకు ఇచ్చిన స్థలాలను వెంటనే సర్వే చేసి ఇవ్వాలని, రూరల్ సీఐ రామకృష్ణ, సర్వేయర్ ప్రతాప్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## సమయాన్ని వృథా
# చేయకుండా చదువుకోండి

### విద్యార్థులకు బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి సూచన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని... సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు చదువుకోవాలని బీసీ వెల్ఫేర్ కుష్బూ కొఠారి పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం పట్టణం లో బీసీ కళాశాల హాస్టల్ లో శుక్రవారం డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో చదువుతున్న 628 మంది పదో తరగతి విద్యార్థులు అంతా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా డివిజన్ స్థాయిల్లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని. మొదటి రోజు తాడిపత్రి డివిజన్,రెండో రోజు అనంతపురం డివిజన్ లో , మూడవ రోజు ఆఖరి రోజు కళ్యాణదుర్గం డివిజన్లో నిర్వహించామన్నారు. హాస్టల్లో ట్యూటర్లను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే స్లిప్ టెస్టు కూడా నిర్వహిస్తామన్నారు.



మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, ఆ పరీక్షలకు ఒత్తిడి లేకుండా సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని సూచించారు. గత ఫలితాల్లో 22 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని, ఈ సారి అందరూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ఉత్తీర్ణత కావాలని కోరారు. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ టీచర్లు ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు డీడీ సొంత ఖర్చులతో ప్యాడ్లు అందజేశారు. అలాగే కళ్యాణదుర్గం డివిజన్లోని 220 మంది పదో తరగతి విద్యార్థులకు దాత రిపోర్టర్ బి.మల్లేసు రూ.10 వేలు విలువ చేసే కం బాక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రిపోర్టర్ ను డీడీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. డీడీని, ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి, టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు మస్తాన్, కుల్లాయిస్వామి, రాజశేఖర్ నాయుడు, సతీష్, సత్యనారాయణ, అశ్వర్థ, ఆది నారాయణ, సురాంజినేయులు, నాగరాజు, ఓబులమ్మ, ఆరుణ కుమారి, పద్మావతి, తదితరుల పాల్గొన్నారు.